بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ

సంపుటి 1 | సంచిక 14

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadarqadian.in

03 రమజాన్ 1437 హి.ఖ, 09 ఎహ్సాన్ 1395 హి.శ, 09 జూన్ 2016


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మువినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**షైతాని తత్వంనకు పూర్తిగా భిన్నమైన, విముక్తికి మూలమైన ఏకేశ్వరోపాసనం సమయానుకూలపు ప్రవక్తను, అనగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించ కుండా, వారిని అనుసరించ కుండా లభించదు. ప్రవక్తలను అనుసరించకుండానే ఏకేశ్వరోపాసనం పొందడం అనునది అర్ధం లేని మాటలే కాకుండా ఆత్మలేని శరీరం వంటిది.**

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"మేము ముందే తెల్పినట్లు షైతాని తత్వంనకు పూర్తిగా భిన్నమైన, విముక్తికి మూలమైన ఏకేశ్వరోపాసనం సమయానుకూలపు ప్రవక్తను, అనగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించకుండా, వారిని అనుసరించ కుండా లభించదు. ప్రవక్తలను అనుసరించకుండానే ఏకేశ్వరోపాసనం పొందడం అనునది అర్ధం లేని మాటలే కాకుండా ఆత్మలేని శరీరం వంటిది. ఇప్పుడు పవిత్ర ఖుర్ఆన్ నేను తెలిపిన దానికి అనుగుణంగా మానవుని ముక్తికి ప్రవక్తల అనుసరణను జోడించినదా? లేదా అందుకు భిన్నముగా భోధించినదా? అనే అంశంను గూర్చి చర్చించుకోవలసియున్నది. ఈ వాస్తవాన్ని తెలియజేయుటకు నేను మీ ముందు కొన్ని ఖుర్ఆన్ సూక్తులను ప్రస్తావించెదను:(పార:18,అన్నూర్) (۱) قوله تعالیٰ- قُلْ اَطِيْعُوا اللّٰهَ وَاَطِيْعُوا الرَّسُوْلَ నీవు తెలుపుము, అల్లాహ్‌కు విధేయులు కమ్ము, అతని ప్రవక్తకు విధేయులు కమ్ము. అల్లాహ్ ఆదేశాలను తగ్గించడం పాపమవడమే గాకుండా, నరకంలో పడవేయుననుది కూడ అందరు అంగీకరించిన విషయమే. పై సూక్తిలో ఏ విధముగా నైతే అల్లాహ్ తాలా తన పట్ల విధేయతను చూపమని ఆదేశించుచున్నాడో, అదే విధముగా ప్రవక్తల పట్ల కూడ విధేయతను చూపించమని ఆదేశించడమైనది. కావున ఈ ఆదేశాన్ని ఎవరైతే తిరస్కరించెదరో వారు నరకములో పడవేయు శిక్షకు అర్హులగు పాపము చేసినట్లు భావించబడుదురు.

(۲) قوله تعالیٰ- يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُقَدِّمُوْا بَيْنَ يَدَيِ اللّٰهِ وَرَسُوْلِهٖ وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ (الجزو نمبر ۲۶ سورۃ حجرات)

ఓ విశ్వాసులారా! అల్లాహ్, అతని ప్రవక్త యొక్క ఆదేశమును మించి మరే విషయం గొప్పది కాదు. అనగా అల్లాహ్, ప్రవక్తల ఆదేశాలకు అనుగుణంగా నడుచుకొనుము, అవిధేయతలో దేవునికి భయపడుము. దేవుడు ఆలకించుతాడు, గ్రహించుతాడు. దీని ద్వారా తెలియనది ఏమనగా ఏ వ్యక్తి అయితే కేవలం తన స్వీయ ఏకేశ్వరోపాసనం పై నమ్మకంను ఉంచి, ప్రవక్తల అనుసరణను కాదని, వారితో సంబంధమును తెగతెంపులు చేసుకొని, తనకు తాను వేరుగా ఉంటు, అపహాస్యం చేస్తూ అడుగులు ముందుకు వేసినచో అతడు దేవుని పట్ల అవిధేయతను చూపిన వాడిగా, విముక్తి పొందని వాడిగా లెక్కింపబడును. (భాగము 26, హుజరాత్)

(۳) قوله تعالیٰ- مَنْ كَانَ عَدُوًّا لِّلّٰهِ وَمَلٰۤئِكَتِهٖ وَرُسُلِهٖ وَجِبْرِيْلَ وَمِيْكٰلَ فَاِنَّ اللّٰهَ عَدُوٌّ لِّلْكٰفِرِيْنَ

ఏ వ్యక్తి అయితే అల్లాహ్, అతని దేవదూతలు, అతని ప్రవక్తలు, జిబ్రాయిల్, మరియు మీకాయిల్ యొక్క శత్రువో, అల్లాహ్ కూడ అతని శత్రువే. (అల్ బఖరహ్)

(۴) قوله تعالیٰ- يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اٰمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَالْكِتٰبِ الَّذِيْ نَزَّلَ عَلٰى رَسُوْلِهٖ وَالْكِتٰبِ الَّذِيْۤ اَنْزَلَ مِنْ قَبْلُ ؕ وَمَنْ يَّكْفُرْ بِاللّٰهِ وَمَلٰۤئِكَتِهٖ وَكُتُبِهٖ وَرُسُلِهٖ وَالْيَوْمِ الْاٰخِرِ فَقَدْ ضَلَّ ضَلٰلًۢا بَعِيْدًا

ఓ విశ్వాసులారా! దేవుని విశ్వసించండి, మరియు అతని ప్రవక్తలను, అతని ప్రవక్తలపై అవతరించిన గ్రంధములను అనగా పవిత్ర ఖుర్ఆన్‌పై, మరియు గతంలో అవతరించబడిన గ్రంధాలను కూడ విశ్వసించుము. అనగా తౌరాత్, మొ॥నవి. ఎవరైతే అల్లాహ్‌పై, అతని దేవదూతలపై, అతని ప్రవక్తలపై, మరియు ప్రళయ కాలముపై విశ్వాసంను కల్గియుండరో వారు వాస్తవానికి చాలా దూరంలో ఉందురు. అనగా విముక్తిని పొందలేరు. (భాగము 5, అన్నిసా)

(۵) قوله تعالیٰ- وَمَا كَانَ لِمُؤْمِنٍ وَّلَا مُؤْمِنَةٍ اِذَا قَضَى اللّٰهُ وَرَسُوْلُهٗۤ اَمْرًا اَنْ يَّكُوْنَ لَهُمُ الْخِيَرَةُ مِنْ اَمْرِهِمْ ؕ وَمَنْ يَّعْصِ اللّٰهَ وَرَسُوْلَهٗ فَقَدْ ضَلَّ ضَلٰلًا مُّبِيْنًا

అల్లాహ్ అతని ప్రవక్త ఒక విషయంలో ఏదేని తీర్మాణం చేసిన తరువాత, విశ్వాస పురుషుడు గాని, విశ్వాస స్త్రీ గాని తమ విషయంలో తమ ఇష్టాను సారంగా తీర్మానించుకొనుట ధర్మ బద్ధము కాదు. ఎవడేని అల్లాహ్, అతని ప్రవక్తను అతిక్రమించిన అతడు స్పష్టమైన దుర్మార్గములో పడిపోవును. (అల్ అహ్జాబ్:37)

(۶) قوله تعالیٰ- وَمَنْ يَّعْصِ اللّٰهَ وَرَسُوْلَهٗ وَيَتَعَدَّ حُدُوْدَهٗ يُدْخِلْهُ نَارًا خَالِدًا فِيْهَا ۪ وَلَهٗ عَذَابٌ مُّهِيْنٌ

ఎవరైతే అల్లాహ్, అతని ప్రవక్తకు అవవిధేయుడై యుండునో, మరియు వారు నిర్ధారించిన హద్దులను అతిక్రమించునో, అల్లాహ్ అతనిని నరకంలో పడవేయును, చాలా కాలం వరకు అతడు నరకంలోనే పడి యుండును, అతనిని అంతమొందించు శిక్ష అతనికి విధించబడును. (భాగము 4 అన్నాసా)

ఇప్పుడు చూడండి ప్రవక్తలతో అనుబంధమును తెంచుకోవడం కన్న మరో పెద్ద పాపము ఏమై యుండును. అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు, ఎవరైతే ప్రవక్తలతో తెగతెంపులు చేసుకొందురో వారికి చాలా కాలం వరకు నరకపు శిక్ష విధించబడును. కాని మియాం అబ్దుల్ హఖ్ మాత్రం నబియే కరీంను తిరస్కరించిన వ్యక్తి ఒకవేళ ఏకేశ్వరోపాసానంను అనుసరించుచున్నచో అతడు స్వర్గంను పొందునని ప్రకటించుచున్నాడు. ఏకేశ్వరోపాసనంనకు మూలమైన నబియే కరీం (స) ను తిరస్కరించు వారు, అవిధేయత చూపు వారు స్వర్గంలో ప్రవేశించుటకు, వారి హృదయంలో ఎలాంటి ఏకేశ్వరోపాసనం ఉన్నదో నాకు అర్ధం కావడం లేదు. అసత్యులపై అల్లాహ్ శాపం పడుగాకా!

(۷) قوله تعالیٰ- وَمَاۤ اَرْسَلْنَا مِنْ رَّسُوْلٍ اِلَّا لِيُطَاعَ بِاِذْنِ اللّٰهِ

ప్రవక్త లందరిని ఎందుకు అవతరింప జేసినాము అనగా అల్లాహ్ ఆదేశానుసారం మీరు వారిని అనుసరించుము. (భాగము 5, అన్నిసా)

ఈ సూక్తి ప్రకారం ప్రవక్తలను అనుసరించుట తప్పనిసరి. కావున ఎవరైన ప్రవక్త అనుసరణ నుండి వైదొలగినచో వారు ఎలా ముక్తిని పొందగలరు.

(۸) قوله تعالیٰ- قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِيْ يُحْبِبْكُمُ اللّٰهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ ؕ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ○ قُلْ اَطِيْعُوا اللّٰهَ وَالرَّسُوْلَ ۚ فَاِنْ تَوَلَّوْا فَاِنَّ اللّٰهَ لَا يُحِبُّ الْكٰفِرِيْنَ ○

మీకు అల్లాహ్ పట్ల ప్రేమ ఉన్నచో నన్ను అనుసరింపుము. అప్పుడు అల్లాహ్ మిమ్ములను ప్రేమించును, మీరు చేసిన దోషములను క్షమించును. అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు, దయామయుడు. అని నీవు వారితో చెప్పుము. (ఆలే ఇమ్రాన్: 32)

ఈ సూక్తుల ద్వారా స్పష్టమైనదేమనగా, పాపముల మన్నింపు కేవలం అల్లాహ్ తాలా యొక్క ప్రేమకు నిదర్శనమైన హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించడం వల్లనే సాధ్యమగును. ఈ అంశంపై ఎవరైతే విశ్వాసాన్ని కల్గియుండరో వారందరు మతభ్రష్టులే."

(హఖీఖతుల్ వహీ, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 127-130)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం** :- ( రమజాన్ మాసము దృష్ట్యా జూలై 3, 2015 నాటి జుమా ప్రసంగంను అందించడం జరుగుతుంది)

అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్‌లో ఆదేశించిన ఆదేశములను గుర్తుంచుకొనుట, వాటిని స్మరించుకొనుట, గుర్తు చేయవలసిన బాధ్యత గల వారు ఇతరులకు గుర్తు చేయుట, విశ్వాసుల జమాఅత్ యొక్క కర్తవ్యము. నేను తెల్పినట్లు ఆ ఆదేశాలను ఇతరులకు గుర్తింపజేయుట, గుర్తుజేయుట, గుర్తుజేయు బాధ్యత గలవారిలో మనలోని మురబ్బీలు లేదా పదవిదారులైన వారందరున్నారు. అల్లాహ్ తాలా కృపానుసారము జమాఅత్ వ్యవస్థలో కేంద్ర వ్యవస్థతో పాటు ఉపశాఖల వ్యవస్థ కూడ గలదు. అనంతరం జమాఅత్ వ్యవస్థలో కూడ, ఉపశాఖల వ్యవస్థలో కూడ జాతీయ స్థాయి నుండి ప్రాంతీయ, వీధి స్థాయి వరకు పదవిదారులున్నారు. విస్తృతముగా ఖిలాఫత్ బాధ్యతల పట్ల ఖిలాఫత్‌కు గట్టి సహాయకులై తమ బాధ్యతలను నిర్వర్తించునని ప్రతి పదవిదారునితో ఆశించబడును. ఈ విషయమును మురబ్బీలు, పదవిదారులందరు అర్థము చేసుకొన్నచో జమాఅత్‌లో ఒక విప్లవాత్మక మార్పు సంభవించవచ్చును. అల్లాహ్ తాలా ఆదేశములను గుర్తు చేయించుట, లేదా అల్లాహ్ తాలా నాకు సాక్షికముగా, పూర్తిగా జీవితమును అంకితము చేయు అనుగ్రహము కలిగించి జమాఅత్ సేవ అవకాశము ప్రసాదించి నందున మొట్టమొదటగా నేనెంత వరకు అల్లాహ్ తాలా ఆదేశములను పాటించుటకు కృషి చేయుచున్నాను, తద్వారా నేను ఇతరులకు ఆయా ఆదేశములను గుర్తు చేయించగల వాడనైదునని నన్ను నేను పరిశీలించుకోవలెనను భావము ఏర్పడవలెను. నేను కేవలము ఇతరలకు గుర్తు చేయించుచున్నాను, కాని నా ఆచరణ అందుకు విరుద్ధముగా యుండి లేదా దూరముండినచో ఇది చాలా భయంకరమైన స్థితి. చాలా పశ్చత్తాపము అవసరముండును. సాధారణముగా పశ్చత్తాపము చేయుచుండవలెను, కాని ఈ విషయము పట్ల మరింత పశ్చత్తాపము అవసరముండును.

ఉపదేశించుట నా కార్తవ్యము కాదని మనలోని ఏ పదవిదారుడు భావించకూడదని ఇచట నేను స్పష్టము చేయదలచితిని. ప్రతి కార్యదర్శి, అతడు అతిథ్య కార్యదర్శి అయినను లేదా ఉపశాఖలలో ప్రజా సేవా కార్యదర్శి అయినను లేదా ఆటల పర్యవేక్షకుడైనను అతడు ఏ విధముగానైనను సేవ చేయుచున్నచో తమ ఆదర్శములను నెలకొల్పుట తప్పనిసరి. ఇది జరిగినచో మస్జిదులలో నమాజుల హాజరు అయినను లేదా ఇతర త్యాగములు లేదా ప్రజా హక్కుల విషయమైనను, అల్లాహ్ తాలా కృపానుసారము జమాఅత్‌లోని 50% సభ్యులు అల్లాహ్ తాలా ఆదేశములను పాటించువారగుదురు. ప్రతి స్థాయిలో సేవ చేయుచున్న వ్యక్తి నేనెంత వరకు ఈ ఆదేశములను పాటించుచున్నాని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. వీటిని స్మరించుకొంటూ తమ స్థితిని మెరుగుపరచుకుంటూ ఇతరులకు చూపవలెను. నేను నాలో పవిత్ర మార్పులు చేసుకొనుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసినానని ప్రకటించుకొను ప్రతి అహ్మదీ అల్లాహ్ తాలా ఆదేశములను చూచుచు, గుర్తు చేసుకొంటూ, స్మరించుకొనుట కర్తవ్యముగా భావించవలెను. మనము ఇటుల చేయడం మొదలు పెట్టినచో ఒక గొప్ప విప్లవమును సృష్టించగలము. స్వీయ సవరణయే కాక ప్రపంచానికి నిజమైన సద్గుణముల ప్రమాణములను చూపవచ్చును. కనుక ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. అల్లాహ్ తాలా ఆదేశములను వెతికి వెతికి వాటిని పాటించవలెను.

ఒక విశ్వాసి విశిష్టతలు కావలెనను కొన్ని విషయములను నేను గత ఖుత్బాలో ప్రస్తావించియుంటిని. నేడు కూడ నేను కొన్ని విషయములను ప్రవేశపెట్టెదను. దాసుల సంస్కరణకు రమజాన్ మాసము ఒక పెద్ద కారణమగును. ఈ మాసము ఒక వైపు మనకు మన ఆరాధనల వైపు శ్రద్ధ కలిగించుచు మన బలహీనతలను కూడ గుర్తు చేయుచు వాటిని దూరము చేసుకొనుటకు కూడ ఈ మాసము కారణమగును. కనుక ఈ మాసములో మనము మన బలహీనతలను గుర్తించుచు, అల్లాహ్ తాలా ఆదేశములను స్మరించుకొనుచు, తమ సంస్కరణ చేసుకోవలెను. ఒక వేళ మనము పూర్తిగా ప్రయత్నించనిచో రమజాన్ మాసపు ఉదయపు నిష్టపూరితమైన ఆహారము, సాయంత్రపు నిష్టనువిడుచు సమయపు ఆహారముల నుండి ప్రయోజనం పొందవలెనని ఆశించినను, అవి మన ఆధ్యాత్మిక, శిక్షణా ప్రమాణాలను వృద్ధిచెందించుటలో ఎలాంటి ఆచరణాత్మక ప్రభావాన్ని చూపించలేవు. అలాంటి వారి పరిస్థితి ఎట్లుండుననగా కొందరిని ఉపవాసములు ఉండమనగా సాకులు చూపుదురు, నఫిల్ నమాజ్, తరావీహ్ నమాజ్ కొరకు ఆహ్వానించగా సాకులు చూపుదురు, నమాజ్‌లు సల్పమని అడిగిన, సామూహికంగా సల్పమని అడిగిన సాకులు చూపుదురు, కాని ఉపవాసపు నిష్టా విడుచు సమయంలో రమ్మని చెప్పగా ఎందుకు రాము మేమింక మార్గభ్రష్టులము కాలేదు అందురు. కావున మనలో ఎవ్వరు కూడ ఇలాంటి విశ్వాసులు కాకూడదు. ఇలాంటి వారే ధర్మాన్ని నవ్వుల పాలు చేయుదురు. ఇది ముసల్మానుల పరిస్థితులను హాస్యం కన్న మిక్కిలి క్లిష్టంగా చూపుతున్నది. అల్లాహ్ తాలా వీరిని కరుణించు గాక! కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించువారి ప్రమాణములు చాలా ఉన్నతమై, గొప్ప స్థాయి కలిగియుండవలెను.

సరియైన కారణము లేనిదే ఉపవాసములను కూడ విడిచిపెట్టకూడదు. రమజాన్ ఉద్ధేశమైన ఆరాధనను కూడ ఉత్తమ రీతిలో నిర్వర్తించుటకు కృషి చేయవలెను. ఇదే విధముగా రమజాన్‌లో పవిత్ర ఖురాన్ అధికముగా పఠించుట కూడ (దైవ ప్రవక్త) పద్ధతే. మరియు జిబ్రాయిల్ అలైహిస్సలాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైమి వసల్లం గారికి రమజాన్ మాసంలో ఖుర్‌ఆన్‌ను పఠింప జేయించేవారు. (సహీ బుఖారి, కితాబ్ బద వుల్ వహీ, బాబ్ కైఫ కాన బదవుల్ వహీ ఇలా రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లం.....హదీస్ 6) ప్రతి ఒక్కరు పవిత్ర ఖురాన్ పఠనము వైపు ప్రత్యేకముగా శ్రద్ధ వహించవలెను. అందులోని ఆదేశములను అన్వేషించుచు తమపై అన్వయించుకోవలసిన అవసరముంది.

తరావీహ్ నమాజ్‌ను విధిగా చేయబడకున్నను హజ్రత్ ఉమర్ రజిఅల్లాహ్ తాలా అన్‌హు తహాజ్జుద్ నమాజ్ సల్పలేని వారి కోసం నఫిల్ ఆరాధనల పుణ్యం చేకూర్చడం కొరకు ఏర్పాటు చేయడమైనది. నఫిల్ నమాజ్ కూడ సల్పినట్లు ఉంటుంది, ఖారీల ద్వారా ఖుర్‌ఆన్‌ను విన్నట్లు ఉంటుంది. నేటి కాలంలో సమయం చాలా తక్కువ దొరకుతుంది కావున కొన్ని రకాతులైన తప్పకుండ సల్పవలెయును. ఉపవాస దీక్ష ఉండుటకు నిద్ర నుండి మేల్కొనగానే అనవసరపు విషయాలు మాట్లాడుటకు బదులు ముందుగా నఫిల్ నమాజ్ సల్పవలెయును. తరావీహ్ ఉపవాసంతో తప్పని నిబంధన కాదు. అదేవిధముగా తహాజ్జుద్ కూడ తప్పని నిబంధన కాదు, కాని నవాఫిల్ తప్పకుండ సల్పవలెను. విశ్వాసులకు సాధారణ రోజులలో కూడ తహజ్జుద్ సల్పమని ఆదేశము గలదు, లేదా సూచన గలదు. ఈ వివరణ నేను ఎందుకిచ్చాననగా మిత్రులొకరు ఉపవాసం ఉండేవారు తప్పకుండా 8 రకాతుల తరావీహ్ సల్పవలెయును, లేదా తహాజ్జుద్ సల్పవలెయును. అని నాతో తెల్పిరి. అందుకే తహజ్జుద్ లేదా తరావీహ్ ఉపవాసం కొరకు నిబంధన కాదని వివరించుచున్నాను. ఆరాధనలు తప్పనిసరి. ఎప్పుడు సమయం లభించిన నవాఫిల్‌లు సల్పవలెయును. ఉపవాసంతో అనుసంధానమైనది ఒకటి గలదు. అది ఖుర్‌ఆన్ పఠనము. ఇది ప్రవక్త గారి పద్ధతియే. అందుకే ప్రతి ఒక్కరు పవిత్ర ఖురాన్ పఠనము వైపు ప్రత్యేకముగా శ్రద్ధ వహించవలెను. నమాజ్, ఆరాధన సాధారణముగా ప్రతి విశ్వాసి కర్తవ్యమని నేను చెప్పినాను. కాని రమజాన్‌లో ఆయా ఆరాధనల, నమాజులలో మరింత సౌందర్యమును పుట్టించుటకు ప్రయత్నించవలెను. ఇదే విధముగా అధికాధికముగా తమ నాలుకలను దైవ స్మరణతో తడి చేసుకొంటుండవలెను.

ఈ రమజాన్ మాసపు వాతవరణంలో ఒకవేళ మనలో ఎవరైన నమాజ్‌ల పట్ల, ఆరాధనల పట్ల అశ్రద్ధ కనబర్చినచో దానిని దూరం చేస్తు ఈ ప్రత్యేకమైన ఆజ్ఞను నిరంతరం మన జీవిత భాగంగా చేసుకొనుటకు ప్రయత్నించాలి. కేవలం రమజాన్ వరకే ఈ ఆజ్ఞను పాటించకూడదు, లేదా ఈ ఆజ్ఞ రమజాన్ కొరకే ప్రత్యేకించ బడలేదు. ఒక విశ్వాసి ఈ ఆజ్ఞను ఎల్లప్పుడు పాటించవలెయును. అందుకే మనలో ప్రతి ఒక్కరు నమాజ్‌లు మరియు ఆరాధనలు అల్లాహ్ యొక్క ప్రాథమిక ఆజ్ఞలలో ఒక ఆజ్ఞ అని అర్థం చేసుకొనవలెయును. ఇది రమజాన్ మాసము, శుభప్రధమైన మాసము, దు:ఆలు స్వీకరించబడు మాసము, అని మనలో అనేకులకు ఆరాధనల వైపు శ్రద్ధ కల్గుచున్నది. కావున అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహములను, మరియు ఈ మాసము నుండి ప్రయోజనములు పొందువారము కావలెయును. అల్లాహ్ తాలా చూపు మన హృదయముల లోతుల వరకు గలదని గుర్తుంచుకోవలెను. అతడు మన ఉద్ధేశమును ఎరుగును. మన కర్మలను మన ఉద్ధేశముల ప్రకారము చూడును. అల్లాహ్ తాలా భీతిని ఏర్పరచుకొను ఉద్ధేశముతో మస్జిదులను ఆవాసపరచుచు ఆరాధనల వైపు దృష్టి సారించవలెను. తర్వాత ఈ మాన ఆరాధనలను జీవిత భాగములుగా చేసుకొనుటకు ప్రయత్నించవలెను. తహజ్జుద్ అలవాటు పడినచో లేదా పగలు అదనపు నమాజులు సలుపు అలవాటు పడినచో ఈ అలవాటును శాశ్వతముగా అవలంభించుటకు కృషి చేయవలెను. అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్‌లో ఇట్లు నుడివెను. యా అయ్యుహన్నాసుబుదూ రబ్బకుముల్లజీ ఖలఖకుమ్ వల్లజీన మిన్ ఖబ్లికుమ్ లఅల్లకుమ్ తత్తఖూన్ (అల్‌బఖరహ్: 22)

ఓ ప్రజలారా! మీరు దైవభీతి పొందుటకు మిమ్ములను, మీ కంటే పూర్వము యున్న వారిని పుట్టించిన వానిని మీరు ఆరాధింపుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయము పట్ల ఒక చోట ఇట్లనిరి. ఓ ప్రజలారా! మిమ్ములను పుట్టించిన వానిని మీరు ఆరాధింపుము. (హఖీఖతుల్ వహీ : రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 340)

మరల ఇలా తెల్పిరి: మిమ్ములను పుట్టించినవాడే ఆరాధనకు అర్హుడు. అనగా సజీవముగా నుండువాడు అతడే, అతనినే ఆరాధించుము. అల్లాహ్ తాలాతో ప్రత్యేక సంబంధము కలిగి యుండుట, (8వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

మీ గృహాలలో సంఖ్య పెరిగినందున, మీ ఆర్థిక వ్యవస్థలో వృద్ధి కల్గినందున అల్లాహ్ అనుగ్రహంతో బహిర్గతంగా జమాఅత్‌కు నిర్మాణ రూపంలో కూడ వృద్ధి లభించినది. నిశ్చయముగా మనము ఈ అనుగ్రహములపై అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకొనవలెను.

అల్లాహ్ తాలా మీకు లేదా మీ తండ్రులకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును ప్రసాధించెను. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం మాత్రమే, గోప్యతతో కూడిన కొన్ని సత్కార్యముల వలన అల్లాహ్ తాలా ఈ భాగ్యమును నొసంగెను. ఆ సత్కార్యములను కొనసాగించుటకు, తమ నడవడికలను పూర్వం కన్న ఉత్తమముగా తీర్చిదిద్దుకొనుటకు ప్రయత్నించాలి, వివిధ జాతులకు, వర్గాలకు చెందిన వారు అనేకులు జమాఅత్‌లో చేరుతున్నారు. వారందరు జన్మ:తా అహ్మదీయులైనను లేక తదుపరి కాలంలో అహ్మదీయ్యత్‌ను స్వీకరించిన వారైనను, వలస పేరుతో ఇచటికి చేరుకున్నను, లేదా ఇచటనే జన్మించిన వారైనను వారందరు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడి జమాఅత్‌లో చేరిన హక్కును నెరవేర్చుటకు నేడు వారందరు స్వచ్ఛమైన ఇస్లాం భోదనల కనుగుణంగా ఆచరించుటకు ప్రయత్నించవలెనను విషయము వైపు దృష్టి సారించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన బైఅత్ హక్కును కూడ నెరవేర్చుకునే భాగ్యమును ప్రసాధించునుగాకా! మన ఆచరణల ద్వారా ప్రపంచానికి సన్మార్గమును చూపువారిగా చేయునుగాకా! అల్లాహ్ తాలా మనకు చేసిన ఉపకారములకు వాస్తవంగా కృతజ్ఞతలు తెలుపువారలము అగుదుము గాకా! అల్లాహ్ తాలా మనకు ఈ భాగ్యమును నొసంగును గాకా! (ఆమీన్)

**సయ్యుద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 06 మే 2016 (06 హిజ్రత్ 1395 హి.ష) తేదీన మస్జిద్ నుస్రత్ జహాఁ - డెన్మార్క్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

సుమారు 11 సంవత్సరాల తరువాత నేను ఇక్కడి పర్యటణకు వచ్చినాను, సమయం ఎలా గడిచినదో తెలియడం లేదు, ఎందరో బాలబాలికలు నేడు యవ్వనంలోకి అడుగిడినారు, మరికొందరు బాలబాలికలు తల్లిదండ్రులు అయి ఉండ వచ్చును. బహిరంగముగా కూడ అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌పై చాలా అనుగ్రహంను కురిపించినాడు. మస్జిద్ తోపాటు ఒక ప్రాంగణము, కార్యలయాలు, లైబ్రేరి మరియు ఇతర సౌకర్యాలను కూడ సమకూర్చుకున్నాము, అదే విధముగా మస్జిద్ ముందు తీసుకున్న గృహమును కూడ నూతన సౌకర్యాలతో అలంకరించుకోవడం జరిగినది. మిష్నరి నివాసం, అతిథి గృహం, ఒక పెద్ద ప్రాంగణం మొ॥నవి నిర్మించుకున్నాము. ఇవన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే సాధించుకొన్నాము. మీ గృహాలలో సంఖ్య పెరిగినందున, మీ ఆర్దిక వ్యవస్థలో వృద్ధి కల్గినందున అల్లాహ్ అనుగ్రహంతో బహిర్గతంగా జమాఅత్‌కు నిర్మాణ రూపంలో కూడ వృద్ధి లభించినది. నిశ్చయముగా మనము ఈ అనుగ్రహములపై అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకొనవలెను. ఆ కృతజ్ఞత ఏ విధముగా ఉండవలెను, ఆ కృతజ్ఞత యొక్క ముఖ్యోద్దేశము ఏమిటి? దానిని గూర్చి మనము ఇప్పుడు తెలుసుకుందాము. మనము ఈ కాలపు అవతారపురుషున్ని విశ్వసించినాము. వారిని గూర్చి ఆఁ హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం "ఒక వేళ విశ్వాసం కృతిక నక్షత్రం వరకు చేరుకున్నను దానిని ఈ వ్యక్తి తిరిగి తీసుకవచ్చునని" తెల్పినట్లుగా కూడ మనము పరిపూర్ణముగా విశ్వాసించెదము. అందువలనే మన ఆలోచనలను కూడ విశ్వాసుల ఆలోచనలకు అనుగుణంగా మార్చుకోవలెను, కేవలం బహిర్గతంగా కృతజ్ఞతలు తెలుపుచు లేదా కేవలం నోటితో అల్ హంద్ లిల్లాహ్ పలకడంతో మన భాధ్యత నెరవేరినదని సంతోషించకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కాలంలో పూర్తిగా విశదీకరించి మన ముందు ఉంచిన అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణంగా, అతని ప్రవక్త (స) సూచనల మెరకు ఈ కాలములో మన జీవితమును మనము కొనసాగించుచున్నామా? లేదా?. అని మనలను మనమే పరీక్షించుకోవాలి,

నేను గతంలో కూడ ఇక్కడి అహ్మదీయులకు ఇటు వైపు శ్రద్ధ కల్పించడం జరిగినది. అనగా నేను పైన తెల్పినట్లుగా 11 సంవత్సరాల క్రితం ఇచటికి వచ్చినప్పుడు. సాధారణంగా, మరియు అనేక సందర్భాలలో ఈ ఆంశంపై శ్రద్ధ చూపించడం జరిగినది. అల్లాహ్ తాలా మనకు ఎం.టి.ఏను ఒక బహుమతిగా ప్రసాధించినాడు, దాని ద్వారా నా ప్రసంగాలన్నియు అహ్మదీయులందరి వద్దకు చేరుతుంటాయి. అందుకు నిబంధన ఏమిటనగా మీరు ఎం.టి.ఏ ప్రసారాలను వీక్షించాలి. మొత్తమునకు అల్లాహ్ తాలా మీకు లేదా మీ తండ్రులకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును ప్రసాధించెను. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం మాత్రమే, గోప్యతతో కూడిన కొన్ని సత్కార్యముల వలన అల్లాహ్ తాలా ఈ భాగ్యమును నొసంగెను. ఆ సత్కార్యములను కొనసాగించుటకు, తమ నడవడికలను పూర్వం కన్న ఉత్తమముగా తీర్చిదిద్దుకొనుటకు ప్రయత్నించాలి, అలా కానిచో, ఒకవేళ మన అడుగులు ముందుకు వెళ్ళకుండ నిలచినచో, లేదా ధార్మిక ఆంశాలపై శ్రద్ధ వహించనిచో, వహించ లేకున్నచో మన భావితరాలను మనమే ధర్మము నుండి దూరం చేయుచున్నామని, మరియు అల్లాహ్ తాలా ప్రత్యేక అనుగ్రహంతో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి నుండి (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ మరియు వారిని స్వీకరించుటను నుండి )భావితరాలను దూరం చేసుకున్నవారము అగుదుము అని తప్పకుండా గుర్తుంచుకోవలెను. తల్లి దండ్రులు అహ్మదీయులై యుండి పిల్లలు ఒకవేళ మత భ్రష్టతను స్వీకరించినచో వారు వారి పూర్వీకుల దు:ఆల ప్రతిఫలం పొందలేరు. ఒకవేళ ఏవరైన ఏదైన సత్కార్యమును కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకే ఆచరించి, అతని అనుగ్రహంను ఎల్లప్పుడు పొందుటకు అతని ఆదేశాలకు అనుగుణంగా తమ ఆచరణలలో మార్పు తెచ్చుకున్నచో అల్లాహ్ తాలా సత్కార్యమునకు తప్పకుండ ప్రతి ఫలంను అంధించును, వారి సంతానం కూడా వాటి నుండి ప్రయోజనం పొందును. ఎవరి పూర్వీకులు అహ్మదియ్య జీవితంను గడిపినారో వారు తమ బైఅత్ నిబంధనలను నెరవేర్చి ఈ ప్రపంచము నుండి మరో ప్రపంచమునకు వెళ్ళిపోయిరి. మరియు వారి సంతానం కూడ బైఅత్ నిబంధనలను నెరవేర్చవలెనని ఆశించుచు వారు ఈ లోకంను వీడి వెళ్ళిపోయిరి. కావున మీలోని అనేకులకు బైఅత్ నిబంధనలను నెరవేర్చవలెనని మన పూర్వీకులు మనతో ఆశించినట్లుగా, లేదా ఏ మార్గంలో వారు మిమ్ము నడిపించ గోరినారో నేడు మనము ఆ నిబంధనలను నెరవేర్చుచున్నామా? లేదా? అని, ఆ మార్గంలో పయణించుచున్నామా? లేదా?, కేవలం నామ మాత్రంగానే వారి ధర్మముపై కొనసాగుచున్నమా? లేక కేవలం బంధుప్రీతి వలన మరియు వారితో గల

ప్రాపంచిక ప్రయోజనాల దృష్ట్యా ఈ ధర్మములో కొనసాగుచున్నామా? అని ఆలోచించుకోవలసిన అవసరం ఎంతైన గలదు.

అదే విధముగా స్వయంగా బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారు కూడ మనము విశ్వాసంలో అభివృద్ధి చెందుచున్నామా? లేదా? మన ఆచరణలలో ప్రావీణ్యతను సాధించామా? లేకా ఒకవేళ ఏదేని ఒక విషయానికి ప్రభావితులమై, అహ్మదియ్యత్‌ను స్వీకరించవలెనన్న ఒక సమయపు ప్రేరణన వలనే మనము అహ్మదియ్యత్‌ను స్వీకరించినామా? మరియు నేటి వరకు మన అడుగులు ప్రారంభపు స్థాయిలోనే గలవా? లేక ప్రగతి పథంలో ముందుకు కొనసాగుచున్నాయా? అని పరీక్షించుకోవాలి. మన పాదములు అభివృద్ధి వైపు ముందుకు సాగినప్పుడే మనకు ప్రయోజనం చేకూరును. అభివృద్ధి చెందిన దేశాలకు వలసల రూపంలో చేరుకున్న వారందరు ఇక్కడి సౌకర్యాలు, విలాస వంతమైన జీవితాలు మనలను ధర్మము నుండి ఎక్కడైన దూరం చేయుచున్నాయా? లేకా ఐరోపా అభివృద్ధికి ప్రభావితులమై మనము ధర్మము నుండి దూరం వెళ్ళుచున్నామా? లేదా? అని కూడ ఆలోచించాలి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇక్కడ తూర్పు ఐరోపా నుండి వచ్చిన కోసూవా వారిలో అధికులు అహ్మదియ్యత్‌ను స్వీకరించినారు. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసుడిని స్వీకరించినారు. కావున వారిపై అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక శ్రద్ధ యున్నదని వారందరు గుర్తుంచు కోవలసియున్నది.

మొత్తమునకు వివిధ జాతులకు, వర్గాలకు చెందిన వారు అనేకులు జమాఅత్‌లో చేరుతున్నారు. వారందరు జన్మ:తా అహ్మదీయులైనను లేక తదుపరి కాలంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారైనను, వలస పేరుతో ఇచటికి చేరుకున్నను, లేదా ఇచటనే జన్మించిన వారైనను వారందరు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడి జమాఅత్‌లో చేరిన హక్కును నెరవేర్చుటకు నేడు వారందరు స్వచ్ఛమైన ఇస్లాం భోదనల కనుగుణంగా ఆచరించుటకు ప్రయత్నించవలెనను విషయము వైపు దృష్టి సారించవలెను.

కావున నేను తెల్పినట్లుగా జన్మ:తా అహ్మదీయులు, పూరతన అహ్మదీయులు మరియు నూతన అహ్మదీయులు ప్రతి అహ్మది యువతి యువకులందరు మనము బైఅత్ నిబంధనల హక్కులను చెల్లించినామా? లేకా చెల్లించుటకు ప్రయత్నించు చున్నామా? మరియు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనపై మోపిన భాధ్యతలను నెరవేర్చు చున్నామా? లేదా? అదే విధముగా తమ స్థితిగతులను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి భోధనలకు అనుగుణంగా మార్చుకుంటున్నామా? లేదా? అని, బాల్యం నుండే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చు వివేకం ఉద్భవించు విధముగా మనము మన పిల్లలకు శిక్షణ ఇస్తున్నామా? లేదా?, మన ఆచరణలు ఇస్లాం భోధనలకు అనుగుణంగా ఉండి మన పిల్లలకు ఉదాహరణగా నిలుస్తున్నాయా?లేదా?, మన నమాజ్, మన ఆరాధనలు మరియు మన ప్రతి పని అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సూచించిన విధముగా ఉన్నాయా? లేవా? అని స్వయంగా పరీక్షించుకోవలెను. ఈ విషయాలను ప్రతి ఒక్కరు తమ తమ పరధిలో పరిశీలించుకొన్నచో వాస్తవము ఏమిటో వారికి తప్పక తెలియును. కావున ఈ విషయాలపై పూర్తి అవగాహనను సాధించుటకై మరియు మనము పరిశీలించుకోవలసిన ఉత్తమ విధానములను గూర్చి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనకు మార్గదర్శనం చేసిరి.

ఈ సంధర్భంగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మన నుండి ఏమి ఆశించుచున్నారో వాటిలో నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించెదను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం జమాఅత్‌ను ఉద్దేశించి చాలా ఆవేదనతో ఈ విధముగా ఉపన్యసించిరి:

"ఈ కష్టాల కడలిలో నలువైపుల అంధాకారం, మోసం, నిర్లక్ష్య ధోరణి వ్యాపించుచున్న సమయంలో మన జమాఅత్ సభ్యులకు దైవభీతిని ఏర్పర్చుకోవలసిన అవసరం ఎంతైన గలదు. ప్రపంచ జనులస్థితి ఎంతగా దిగజారిపోయే ననగా దేవుని ఘనతను, అతని హక్కును, అతని ఆదేశాలను పట్టించుకోవడమే మానివేసారు." (తాము చెల్లించవలసిన హక్కులను చెల్లించడం లేదు, వారికి నిర్దేశించిన భాధ్యతలను నెరవేర్చడం లేదు.) "ప్రపంచము మరియు ప్రపంచ కార్యకలపాలలో హద్దులను మీరి లీనమై పోవుచున్నారు. ప్రపంచానికి కొద్దిగా నష్టం వాటిల్లదంను చూసి ధర్మాన్నే వీడుచున్నారు." ( నేటి కాలంలో ధర్మమునకు బదులు ప్రపంచమునకు అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. ధర్మము దూరమైనను పర్వాలేదని భావించుచున్నారు) "ప్రపంచమునకు నష్టం వాటిల్లకుండ కాపాడుటకు ప్రయత్నించుచున్నారు, ఇందుకొరకై అల్లాహ్ తాలా ఆదేశాలను తుంగలో తొక్కుచున్నారు." వీటినన్నింటిని గూర్చి వారు ఈ విధముగా తెల్పుచున్నారు. అనేక వాజ్యాలలో, వారసత్వపు పంపకాలలో, బందువుల మధ్య ఆస్తి పంపకాల విషయంలో, లేక మరే ఇతర విషయాలలోనైన వీటినన్నింటిని మనము క్షుణ్ణంగా చూడవచ్చును. ఈ విషయాలను నేటి రోజులలో సాధరణమైనవిగా భావించుచున్నారు. "అత్యాశతో పరస్పరం పలకరించుకొనుచున్నారు. తుచ్ఛ కోరికల పోటీలో బలహీనులుగా నిలుచుచున్నారు. దేవుడు వారిని బలహీనులుగా ఉంచునంత వరకు వారు ఎలాంటి పాపములు తలపెట్టరు. కాని వారి బలహీనత కొద్దిగా దూరమైనను, మరియు వారికి అవకాశం లభించినచో వారు క్షణంలోనే పాపములు తల పెట్టదరు." ఒకవేళ వారు పాపములనుండి దూరం ఉన్నారంటే అది వారి పుణ్యస్వభావం వలన కాదు, కేవలం వారిలో దైర్యం లేనందు వలనే వారు దూరంగా ఉన్నారు. కొన్నింటి భయం కూడ వారికి గలదు, కాని ఏనాడైతే వారి భయం తొలిగిపోవునో వారు పాపములు చేయుటలో పోటి పడుదురు. "ఒకవేళ మనము నేటి కాలంలో అన్నిచోట్ల అన్వేషించినచో భక్తితో కూడిన దైవభీతి కనుమరుగు అయినదని, స్వచ్ఛమైన విశ్వాసం మాయమైనదని మనకు తెలియును, కాని వారి భక్తితో కూడిన దైవభీతి, స్వచ్ఛమైన విశ్వాసం అన్ని చోట్ల కనుమరుగు కావాలని దేవుడు కోరుకోలేదు." ఏవరి హృదయంలో భక్తిపరమైన దైవభీతి, స్వచ్ఛమైన విశ్వాసపు బీజములు గలవో అవి కూడ వృదా కావలని దేవుడు ఆశించలేదు. "ఎప్పుడైతే ఒక పంట నాశన మవుటకు సిద్ధపడునో, వెంటనే మరొక పంటను పండించును. అందుకే అల్లాహ్ తాలా తెల్పినట్లు "ఇన్నా నహను నజ్జల్‌న జ్జిక్‌రా, వ ఇన్నా లహూ లహాఫిజూన్" ప్రకారం నూతనోత్తేజం గల పవిత్ర ఖుర్‌ఆన్ ఒక్కటే ప్రపంచములో మిగిలియున్నది. మరియు చాలా వరకు హదీసులు గలవు, మరియు వాటి శుభములు కూడ గలవు. కాని హృదయాలలో విశ్వాసం, ఆచరణయోగ్య స్థితిగతులు ఏమియు లేవు." ఈ విధముగా ముసల్మానుల స్థితిగతులను తెలుపడమైనది. నేడు కూడ ఇదే పరిస్థితి గలదు. "కావున పూర్వపు వైభవంను తెచ్చుటకై అల్లాహ్ తాలా నన్ను అవతరింప జేసినాడు. ప్రాంతమంతయు ఖాళిగా ఉండుటను చూసి దేవుని దైవత్వం ప్రాంతాన్ని ఖాళిగా వదులుటకు ఇష్టపడలేదు. అందుకే అల్లాహ్ తాలా వారికి భిన్నంగా సజీవంగా (విశ్వాసం, ఆచరణాత్మకంగా) నుండు ఒక నూతన వర్గమును ఏర్పాటు చేయదలుచుకున్నాడు. ఇందు మూలంగా మేము పదే పదే తెల్పునది ఏమనగా దైవభీతిగల జీవితంను పొందుటకు ప్రయత్నించుము. "

(మల్ఫూజాత్, సంపుటి 4, పుట 395,396 ఎడిషన్ 1985)

కావున నేను తెల్పినట్లు మనము పరిశీలించుకున్నచో ఇది కేవలం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కాలపు పరిస్థితియే కాదు, నేడు ఈ పరిస్థితియే గలదని అర్థం అవును.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరి వారి వర్గపు భాగసామ్యంను పొందినట్లుగా వాగ్దానం చేసిన మనలో ఎందరు అల్లాహ్ తాలా ఆజ్ఞలను తమపై విధిగా భావించుకొనుచున్నారు.? ఇతరులను వీడుము వారి బైఅత్‌లో చేరినామని ప్రకటించుకునే మనలో ఎందరు గలరో తప్పక పరిశీలించుకోవలసి యున్నది. నేను మానవులను, జిన్నాతులను కేవలం నా ఆరాధన కొరకే పుట్టించినానని అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు. మనము మన ఆరాధనల కొరకు ప్రపంచ పనులను త్యాగం చేయుచున్నామా? లేక అందుకు భిన్నంగా మన ప్రపంచ పనుల కొరకు మనం మన ఆరాధనలను త్యాగం చేయుచున్నామా? అని ఆలోచించుకోవలెను. ఒకవేళ సమయానుకూలంగా కొందరు నమాజ్‌లు సల్పినను మనస్ఫూర్తిగా సల్పని వారు కూడ కొందరు గలరు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను విశ్వసించని వారి పరిస్థితిని వీడుము, మనలో కూడ ఇలాంటి వారు గలరు.

ప్రజలతో ఉపకార విధానమును అనుసరించుమని అల్లాహ్ తాలా ఆదేశించగా వీరిలో అనేకులు ఉపకారమును ప్రక్కన పెట్టి ఇతరుల హక్కులను హరించుటకు ప్రయత్నించుచున్నారు. అంతేగాకా వీరిలో మరి కొందరు ప్రపంచ నష్టాన్ని భరించుటకు సిద్ధముగా లేకున్నను, ధర్మమునకు నష్టము వాటిల్లుచున్నను ఏమి పట్టనట్లు ఉందురు. మనలో ఎందరు తమ ఉద్రేక భావాలను హద్దులో ఉంచుకొనుచున్నారు, అధికులు చిన్న చిన్న విషయాలకే ఉద్రేకానికి గురి అవుతుంటారు. ఒకవేళ ఇతర వర్గీయులు ఇలా ప్రవర్తించినచో వారిని మనము మూర్ఖులుగా భావించెదము. కాని ఒకవేళ మనలో కూడ ఇలా ప్రవర్తించే వారు ఉన్నచో చాలా విచారకరము. కావున ప్రతి ఒక్కరు తమ తమ స్థితిగతులను పరిశీలించుకోవలెను. మరియు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తెల్పిన విషయం "అల్లాహ్ తాలా సజీవంగా (విశ్వాసం, ఆచరణాత్మకంగా) నుండు ఒక నూతన వర్గమును ఏర్పాటు చేయదలుచుకున్నాడు." ను ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. మనము కేవలం ఆ సజీవ వర్గంలో చేరుటకు మాత్రమే వారి బైఅత్ చేసినాము. అందువలనే వాటి హక్కులను నెరవేర్చుటకు, సజీవ వర్గంలో లెక్కింపబడుటకు ఎల్లప్పుడు వారి (అ) సూచనలకు అనుగుణంగా నడుచుకోవలెను.

దైవభీతి, దైవానుగ్రహపు అన్వేషణ ద్వారనే మార్గదర్శనం లభించును, ఎప్పటి వరకు దైవభీతి లభించదో, ఎప్పటి వరకు మానవుడు దైవానుగ్రహపు అన్వేషణ కొనసాగించడో, ఎప్పటి వరకు ధర్మమునకై తనను తాను అన్ని రకాల త్యాగాల నిమిత్తం కష్టాలను అనుభవించడం సిద్ధము చేసుకొనడో అప్పటి వరకు స్వచ్ఛమైన మార్గదర్శనంను పొందలేడను విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి:

"ఏ వ్యక్తి అయితే కేవలం అల్లాహ్ తాలాతో భయము నొంది, అతని మార్గమును అన్వేషించుటకు ప్రయత్నించునో మరియు ఆ మార్గమును

పొందుటకు దు:ఆలు చేయునో, అప్పుడు అల్లాహ్ తాలా తన చట్టం ప్రకారం “ వల్లజీన జహాద్ ఫీనా ల నహదియన్నహుం సుబులనా” (అల్ అన్‌కబూత్:70) అనగా ఎవరైతే మమ్ము సర్వంగా భావించి మా మార్గమును అన్వేషించెదరో వారికి మేము మా మార్గమును చూపెదము. ప్రకారం స్వయంగా వారి చేయి పట్టుకొని వారికి మార్గమును చూపించడం జరుగుతుంది.” అల్లాహ్ తాలా మార్గంను పొందుటకు కనీసం కొంచమైన అన్వేషణ చేయవలసి ఉంటుంది. మరల వారి చెడులు వారి నుండి దూరం కావలయునని, అల్లాహ్ తాలా వారికి లభించవలెనని వారు దు:ఆలు కూడ చేయవలసి యుండును. అప్పుడు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెల్పినట్లు నేను పైన పఠించిన సూక్తి ఎవరైతే మమ్ము సర్వంగా భావించి మా మార్గమును అన్వేషించెదరో వారికి మేము మా మార్గమును చూపెదము, “స్వయంగా భక్తుల హస్తములు పట్టుకొని వారికి మార్గమును చూపించును, వారికి మనసంతృప్తి చేకూర్చును, కాని హృదయం అంధాకారం, కారు చీకట్లతో నిండి యుండి, కేవలం నోటితో దు:ఆలు చేస్తూ ఆ దు:ఆ పదాలు కూడ అతి కష్టముగా ఉచ్చరించబడుచున్నచో అట్టి దు:ఆలకు ఏమైన ప్రాధాన్యత ఉండునా?” ఒకవేళ హృదయం అంధాకారం, కారు చీకట్లతో నిండి యుండి, కేవలం నోటితో దు:ఆలు చేస్తూ ఆ దు:ఆ పదాలు కూడ అతి కష్టముగా ఉచ్ఛరించబడుచున్నచో మరియు విశ్వాస పరంగా చూసినచో దేవుని దయవలన మేము ముస్లింలము, అల్లాహ్ తాలాకు భిన్నంగా మరేవరిని దైవంగా భావించము అని నోటి ద్వారా ప్రకటించుతు, ఆచరణాత్మకంగా మాత్రము అన్యారాధనను అనుసరించుచు, దురాచారములలో మునిగి తేలుచు, ధర్మము విషయంలో నూతన విధానాలను వెలికితీయుచు దు:ఆలు చేసినచో ఆ దు:ఆలు స్వీకరించబడవు. “ఏ మార్గంలో సత్ఫలితాలు వెలుగుచూడవో ఆయా మార్గాలను ఎంచుకోవడం వలన ప్రయోజనం ఏమిటి?”. ఇలాంటి దు:ఆల వలన ఏనాడు సత్ఫలితాలు చేకూరవు. వారి స్థితిగతులలో మార్పులు రాకుండా ఇలాగే దు:ఆలు చేసినచో అట్టి దు:ఆలు మనస్పూర్తిగా వెలువడవు. వాటిని అల్లాహ్ మార్గమును పొందుటకు చేయు అన్వేషణ అని, దు:ఆ అని చెప్పుకొనలేము. ఎందుకనగా వాటివలన మంచి ఫలితాలు వెలువడవు. ఒకవేళ సత్ఫలితాలు వెలువడనిచో మనలోనే దోషం ఉన్నట్లు, మనకు దు:ఆలు చేయు విధానం సరిగా తెలియనట్లు, మనము అల్లాహ్ తాలా అదేశాలకు అనుగుణంగా నడుచుకునే వారము కాదని భావించుకొవలెను. మరల ఇలా తెల్పిరి: “ఎప్పటి వరకు మానవుడు పావనమైన హృదయంతో, స్వచ్ఛత, సత్యతతో అన్ని ధర్మవిరుద్ధ మార్గలనుండి, నమ్మకాల నుండి పూర్తిగా దూరమై కేవలం అల్లాహ్ తాలా ఆస్థానంలోనే ఉపస్థితుడై వేడుకొనడో, అప్పటి వరకు అతడు అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక సహాయ, సహాకరంలను పొందుటకు అర్హుడు కాడు అని అర్ధం చేసుకోవలెను. కాని ఎప్పుడైతే అతడు అల్లాహ్ తాలా ఆస్థానంలో ఉపస్థితుడై, అతనినే వేడుకొన్నచో అతని ఈ చర్య అల్లాహ్ కరుణను, సహాయ సహకారాలను ఆకర్షించుటకు అర్హత సాధించును.” ఈ స్థితిలోనే మానవుడు అల్లాహ్ తాలా సహాయ సహకారాలను, అనుగ్రహములను, కరుణను పొందగలడు. “అల్లాహ్ తాలా ఆకాశపు అంచుల నుండి మానవుని హృదయాన్ని పరిశీలించును.” అతడు నిర్లక్ష్యంగా ఉన్నాడని భావించుకొనకుము. “ఒకవేళ ఏదైన కోనలో ఏ విధమైన అన్యారాధన, అంధకార, దురాచారాపు ఆనవాళ్ళు కల్గియున్నను అతని దు:ఆలను, అతని ఆరాధనలను అతని ముఖంపైనే త్రిప్పికొట్టబడును.” అందుకే అన్ని కోణాలనుండి హృదయాన్ని పరిశుభ్రముగా ఉంచుకోవలెను. హృదయంలో ఎక్కడ కూడ అంధకారపు ఆనవాళ్ళను, అన్యారాధన భావనలను , దురాలోచనలను ఉంచుకోకూడదు. ఒకవేళ అలా ఉన్నచో అతని ప్రార్ధనలు ప్రార్ధనలుగా భావించబడవు, అల్లాహ్ తాలా అట్టి ప్రార్ధనలను స్వీకరించడు. “వారి ముఖంపైనే తిప్పికొట్టును. ఒకవేళ అతని హృదయం అన్నిరకాల మానవ కోరికలకు అతీతమై, అంధాకారముల నుండి పావనమై, పరిశుభ్రముగా ఉన్నవని తలచినచో, అట్టివారి కొరకు తన కరుణా ప్రపూర్ణమైన ద్వారములు తెరుచును. మరియు అతనిని తన ఆశ్రయంలోకి తీసుకొని అతని సంరక్షణ బాధ్యతలను కూడ స్వయంగ తానే చూసుకొనును”. మానవ హృదయం పరిశుద్ధంగా ఉన్నప్పుడు మరియు అల్లాహ్ అనుగ్రహం కొరకు మానవుడు అన్ని రకాల త్యాగాలకు సిద్ధపడినప్పుడు, అల్లాహ్ తాలా కూడ మానవుని అన్ని రకాల అవసరాలను తీర్చుతు అతని సంరక్షణకు బాధ్యుడుగా నిలుచును.

(మల్ఫూజాత్ సంపుటి5, పుట 396,397, ఎడిషన్ 1985)

అందువలనే ఒక స్వచ్ఛమైన అహ్మదీయుడు అన్ని రకాల అన్యారాధనల, దురాచారముల నుండి తమ హృదయమును పావనంగా ఉంచుకోవలెను. మేము చాలా నిష్ఠతో, క్రమతప్పకుండా దు:ఆలు చేసినను మా దు:ఆలు స్వీకరించబడలేదని ఆవేధన చెందువారు ఒక్కసారి తమ హృదయములలో అన్యారాధపు, దురాచారపు ఆనవాళ్ళు ఎక్కడైన గుప్తంగానైన ఉన్నాయా? అని, లేక అల్లాహ్ తాలా వారించు విషయాలను ఆచరించుచున్నామా? అని క్షుణ్ణంగా పరిశీలించుకోవలెను.

మరొకచోట దైవభీతిని కల్గించుట కొరకే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను స్థాపించినాడని తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పసాగిరి: “దైవభీతి తగ్గుచున్నదనే విషయంను, మరియు ఈ జమాఅత్ ద్వారా దానిని స్థాపించదల్చినట్లు అల్లాహ్ తాలా నాపై బహిర్గతము చేసెను,” కావున మీరు ఈ విషయాన్ని దృష్టియందుంచు కొనుము. “కొందరు బహిరంగముగానే సిగ్గుమాలిన పనులు చేయుదురు, పాపపు, వ్యభిచారపు జీవితానికి అలవాటు పడిపోయినారు. మరికొందరు వారి సత్కార్యములలో పాపపును కలుపుచున్నారు. రుచికరమైన భోజనంలో కొద్దిగా విషయం కలిపినచో అదంతయు విషముగా మారునను విషయము కూడ వారికి తెలుసు”. మనలో చాలా మంది సత్కార్యములు చేయువారు గలరు, కాని వారి కొన్ని పాపపు పనుల వలన వారు చేసిన సత్కార్యములన్నియు వ్యర్ధమవుచున్నాయి. ఎంత మంచి భోజనమైన, ఎంత మంచి పదార్ధమైన కొద్దిగా విషయం కలసినచో అది విషపదార్ధమే అవును, అదే విధముగా “ కొన్ని చిన్న చిన్న పాపములు, ఇతరులకు చూపించుటకై చేయు పనుల శాఖలు అతి సుక్ష్మమైనను అవి సత్కార్యములో కలసినచో అంత వ్యర్ధమవును. అందుకే అల్లాహ్ తాలా నేడు ప్రపంచానికి దైవభీతిని, పవిత్రతతో కూడిన జీవన ఉదాహారణను పరిచయం చేయుటకు నిశ్చయించుకున్నాడు. ఇందుకొరకే ఈ జమాఅత్‌ను అతడు స్థాపించినాడు.”

(మల్ఫూజాత్ సంపుట 5, పుట 95-96, ఎడిషన్ 1985)

కావున నేడు మనము మన స్థితిగతులు ఇతరులకు దైవభీతికి, పవిత్రతకు ఉదాహారణగా నిలుచుచున్నాయా? ఇతరులకు మనం ఆదర్శప్రాయంగా నిలుచుచున్నామా? లేదా అని పరిశీలించుకోవలసిన అవసరం ఎంతైన గలదు.

మరల తమ జమాఅత్ సభ్యులను ఏ స్థాయిలో చూడదలుచుకున్నాడో తెలుపుతు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పరి: “ ఈ జమాఅత్‌ను అల్లాహ్ తాలా స్వయంగా తన హస్తముల ద్వారనే స్థాపించినాడు. కాని అనేకులు కేవలం వారి ఉద్దేశమును దృష్టియందుంచుకొని మాత్రమే ఈ జమాఅత్‌లో చేరుటను మేము చూస్తున్నాము”. అల్లాహ్ తాలా కేవలం దైవభీతితో నడుచుకొను ఒక సమాజ స్థాపనకై, మరియు తమ మన నైజమును సంస్కరించుకొనుటకై ఈ జమాఅత్‌ను స్థాపించెను. కాని ఇందుకు విరుద్ధంగా చాలా వరకు వారి ఉద్దేశమును పొందుటకై ఈ జమాఅత్‌లో చేరుటకు వచ్చుచున్నారు. దైవభీతిని పొందవలెనన్న ఆలోచనయే వారిలో లేదు. కేవలం వారి స్వార్ధ ప్రయోజనాల కొరకే ఈ జమాఅత్‌లో చేరుతున్నారు. “వారి ఉద్దేశములు వారికి లభించినచో ఉత్తమం, లేనిచో దేవుడు లేడు, ధర్మము లేదని వదిలి పెట్టి వెళ్ళుచున్నారు”. అలా వెళ్ళిన వారిలో తిరిగి విశ్వాసం పేరుకు కూడ కనిపించదు. “కాని వీరికి భిన్నంగా ప్రవక్త (స) గారి అనుచర వర్గమును చూసినచో ఇలాంటి సంఘటణ ఎక్కడ కూడ చోటు చేసుకున్నట్లు మనకు కనిపించదు. వారు ఎప్పుడు ఇలా చేయలేదు, మన బైఅత్ కేవలం క్షమాపణలు కోరు బైఅత్ మాత్రమే”. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరుటకు మనము చేసిన బైఅత్ కేవలం మనం గతంలో చేసిన పాపాల నుండి క్షమాపణలు కోరుతు ఇకపై సత్కార్యములు చేయుదుము అని చేసిన బైఅత్ మాత్రమే, “కాని అనుచర వర్గీయుల బైఅత్ మాత్రం తలలు నరకింప జేసుకొనే బైఅత్”. ఆకాలంలో ఖడ్గములతో యుద్దాలు చేసేవారు. అందువలనే ప్రతి ఒక్కరు, ప్రతి సమయం తమ తలలు వదింప జేసుకొనుటకు సిద్ధముగా నుండేవారు. “ ఒకవైపు వాగ్దానం చేస్తుండే వారు. మరోవైపు వారి ప్రాణము, మానము, గౌరవం, ధనము, సంపాధనంతయు త్యాగము చేసేవారు”, వారికి వారి స్వాభిమానం, గౌరవంను గూర్చి ఎలాంటి ఆలోచనలు ఉండేవి కావు. ఎలాంటి కీర్తి ప్రతిష్ఠలను, అధికారాలను ఆశించలేదు. కేవలం ఇస్లాం కొరకు వారి ధనాన్ని, మానాన్ని, ప్రాణాన్ని, సమయాన్ని వెచ్చించుటకు సిద్ధముగా ఉండేవారు. ఈ వాగ్దానాన్ని నేడు మనము కూడ చేయుచున్నాము, కాని అధికారులలో అధికార కాంక్షను కల్గినవారు కూడ గలరు. కొద్దిగానైన వారు గౌరవంను ఆకాంక్షించు చున్నట్లు వారి ఈ ఆలోచన ద్వార అర్ధం అవుచున్నది. ఒకవేళ వారికి భాధ్యతలు అప్పగించినచో అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపుకొనుచు గతంలో కన్న అధిక శ్రద్ధతో ధార్మిక సేవ చేయుటకు బదులు అధికారులమనే గర్వంను కల్గియుందురు. కావున అధికారులు కూడ ఈ ఆంశంపై శ్రద్ధ చూపవలెను.

మరల వారు (అ) ఇలా తెల్పిరి: “మేము రారాజులము కాగలమని అనుచరులలో ఎవరు ఊహించినారు”, చక్రవర్తిగా బాధ్యతలు చేపట్టెదమని ఎవరికి తెలుసు? ఏదేని దేశాన్ని జయించెదమని ఎవరైన కల గన్నారా?, అరబ్బుల పరిస్థితులను చూసి ఎవరైన ఇలా ఊహించు కోగలరా?, ఏ మాత్రము ఊహించుకోలేరు. “ఇలాంటి ఆలోచనలు ఎవరి మేదస్సుకు తట్టలేదు. వారు అన్ని రకాల ఆలోచనల నుండి దూరం ఉండేవారు. అన్ని వేళల దైవమార్గంలో దు:ఖాలను, బాధలను ఆనంధముతో సహించేవారు. వారు ఎలాంటి గౌరవ మర్యాదలను అధికారమును , ఘనతను, కీర్తి ప్రతిష్ఠలను ఆశించలేదు. కేవలం త్యాగాలు చేయుటకే సిద్దపడేవారు”. అందులోనే వారికి సంతోషం, ఆనందము సమకూరేది. అంతేగాకుండా వారు తమ ప్రాణాలను అర్పించుటకు కూడ ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు, “వారి స్థితి ఎలా ఉండెననగా ఇలాంటి ప్రపంచ ఆలోచనల అన్నింటిని

వారు వదులు కొనిరి, అయినను అల్లాహ్ తాలా వారిని తన అనుగ్రహముతో అనుగ్రహించెను, సత్కరించెను, ఇది వేరొక అంశం". వారు అన్నిరకాల త్యాగాలకు సిద్ధముగా ఉన్నప్పటికి, అల్లాహ్ తాలా వారిని సత్కరించెను, అనుగ్రహించెను. " అంతేగాకా అతని మార్గంలో ఖర్చు చేసిన వారెందరికో అతడు వేల రెట్లు అధికంగా తిరిగి ప్రసాధించెను".

(మల్ఫూజాత్ సంపుట 5, పుట 397,398. ఎడిషన్ 1985, లండన్)

మరల మన గుణగణాలలో ఉన్నతస్థాయిని, సత్కార్యములపై స్థిరపడుటను, చెడులను అంతమొందించు కొనుట వైపు అత్యంత ఆవేధనతో శ్రద్ధ చూపుతు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:

"ఏవ్యక్తి అయితే తన పొరుగువారిలో తమ గుణగణాలతో మార్పును చూచునో గతంలో కన్న ఉత్తమమును చూసినచో ఆ వ్యక్తి ఒక అద్భుతంను చూచినట్లే", మనము అహ్మదీయుల మైనందు వలన మన ప్రవర్తనల ద్వారా మన పొరుగు వారిలో ఇతడు మనవలే ఒక సాధరణా మానవుడేనా అనే ఆలోచన వచ్చినచో అతడు ఒక అద్భుతంను, ఒక నిర్శనమును చూసినట్లే. "వారి ఉత్తమమైన నడవడిక ద్వారా ఇతరులపై చాలా మంచి ప్రభావం పడును". ఈ ఉత్తమమైన నడవడిక ద్వారనే పొరుగు వారు ప్రభావితులగుదురు. మరల ఇలా తెలపిరి, " జమాఅత్‌లో చేరిన తరువాత ఎలాంటి అభివృద్ధిని సాధించారో మాకు అర్థం కావడం లేదని, నేటికి వీరు చెడు ప్రవర్తనలలోనే, అసత్యంలోనే, ఉద్రేకంలోనే ఉన్నారని కొందరు మన జమాఅత్‌పై అభ్యంతరంను వ్యక్తం చేయుచు, నిందలు మోపుచున్నారు". హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) శత్రువులను గూర్చి, అహ్మదియేతరుల అసూయను గూర్చి తెలుపుచున్నారు. వారు అహ్మదియులు ఏ ఏ అంశాలలో అభివృద్ధి చెందినారో అర్థం కావడం లేదని, అసత్యం, మోసం, తగాధలలోనే నేటికి ఉన్నారని నిందలు వేయుచు, అపవాదులు చెప్పు, అభ్యంతరాలు తెలుపుచున్నారు. మరల ఇలా తెలిపెను: "మానవుడు ఉత్తమమైనదని భావించుకొని ఈ జమాఅత్‌లో చేరినవారికి ఇది తలవంపు కాదా?''. ఇప్పుడు అహ్మదియులను ఉద్దేశించి సంభాషించుచుండిరి. ఉత్తమైన మార్గముగా భావించి లేదా జమాఅత్ భోధనలు ఉత్తమమైనవని అహ్మదీయతను స్వీకరించిన వారిలో ఎవరైన పై లక్షణాలు కల్గి యున్నచో ఇది చాలా సిగ్గుపడాల్సిన విషయం. "ఒక సభ్యత, సంస్కారం గల కుమారుడు తన తండ్రి పేరు ప్రతిష్టలను ఏ విధముగానైతే నిలబెట్టునో, అదే విధముగా బైఅత్ చేసిన వ్యక్తి కూడ ఆధ్యాత్మిక కుమారుడి స్థానంను పొందును", కావున ఏ సభ్యత గల కుమారుడైన,ఏ వినయ విధేయత గల కుమారుడైన కేవలం తన తండ్రి పేరు ప్రతిష్టలను కాపాడుటకు మాత్రమే ప్రయత్నించును. అదేవిధముగా బైఅత్ చేసిన వ్యక్తి కూడ ఆధ్యాత్మిక కుమారుడి స్థానంను పొందును , ఇందుకు తగిన ఆధారనం చూపుతు వారు (అ) ఇలా తెల్పిరి: " ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సతిమణులను విశ్వాసుల తల్లులుగా భావించబడును. ఈ కారణం చేతనే హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వాసులకు తండ్రిగా భావించబడును, జన్మనించిన తండ్రి శిశువు భూలోకమునకు వచ్చుటకు కారణమగును" మానవుని సాధరణ జీవితంలో తల్లి దండ్రులు శిశువు భూలోకమునకు వచ్చుటకు కారణమగుదురు. అనగా తల్లిదండ్రుల వలన ఒక ఆత్మ, ఒక శరీరం శిశువు రూపంలో భూమిపైకి వచ్చును. శిశువు జన్మించడం వలన నేలపైకి వచ్చును, తల్లి దండ్రుల వలన "ఒక ప్రాపంచిక జీవితం ఆ శిశువుకు లభించును. కాని ఆధ్యాత్మిక తండ్రి వలన శిశువు ఆధ్యాత్మిక ఎదుగుదల లభించును. మరియు ఆ శిశువుకు కేంద్ర బింధువు వైపు మార్గదర్శనం చూపును", అనగా అల్లాహ్ తాలా వైపు మార్గదర్శనం చేయును. " ఏ తండ్రియైన తన కుమారుడు తనకు తలవంపు చేకూర్చుటను ఇష్టపడునా?". కుమారుడు కూడ తన తండ్రికి తలవంపు తెచ్చుటను ఏ తండ్రి ఇష్టపడదు.

కావున పైన తెల్పినట్లుగా మీరు ఏవిధముగా ఆధర్శ వంతులుగా నిలువలెనగా మీ వలన ఇతరులకు ఎలాంటి భంగం కలుగ కూడదు, మరియు మీ తల్లి దండ్రులకు చెడ్డ పేరు తీసుకరాకూడదు. "ఎవరైన తన కుమారుడు తన తండ్రికి చెడ్డ పేరు తీసుకరావలెనని ఆశించునా? చెలికత్తెలతో తిరగడం, మధ్యం సేవించడం, జూదం ఆడడం, వంటి చర్యలను ఇష్టపడునా?". ఇలాంటి వ్యసనాలకు అలవాటు పడినచో ఏ ముస్లిం తండ్రి వీరిని ఇష్టపడును. ఇలాంటి అలవాట్లను ముస్లిమేతరులు కూడ ఇష్టపడరు. "తండ్రికి తలవంపు తెచ్చు అలవాట్లు అనగా మద్యం సేవించడం వంటివి మొ॥నవి. వంటివాటిని ఎవరు ఇష్టపడుదురు. ఎవరు ఇష్టపడరని నాకు తెలుసు. కాని ఎప్పుడైతే దుర్మార్గపు పుత్రుని వలన తల వంపు వచ్చినచో దుషణాలు, శాపనార్థాలు ఆగవు". ఏవరి పుత్రుడైన అలా చేసినచో ప్రజలు అతనిని వ్రేలు ఎత్తి చూపెదరు. అతని గూర్చి చెడుగా మాట్లాడుకొందురు. అతని తండ్రి గూర్చి కూడ చెడుగానే మాట్లాడుకుందురు. "ప్రజలు అతని తండ్రి వైపు సూచించుచు ఇతడు ఫలాన వారి పుత్రుడు అని హేళనగా మాట్లాడుకొందురు. ఫలాన వారి పుత్రుడు ఫలానా చెడు పనులు చేసినాడని చెప్పుకొందురు. ఆ దుర్మార్గపు పుత్రుడు స్వయంగా తన తండ్రికి చెడ్డ పేరు తెచ్చిపెట్టును. అదే విధముగా ఒక వ్యక్తి ఒక జమాఅత్‌లో సభ్యుడైనప్పుడు ఆ జమాఅత్ పేరు ప్రతిష్టలను పట్టించుకోకుండా ఆ జమాఅత్ నిబంధనలకు విరుద్ధముగా నడిచినచో వారు అల్లాహ్ సన్నిదిలో సమాధానం చెప్పవలసి యుండును". దేవుని గుప్పిట్లోకి వచ్చును, "ఎందుకనగా కేవలం అతడు ఒక్కడు మాత్రమే నాశనం కాకుండ తన దుష్ట ఆచరణల ద్వార ఇతరులను సత్యత, సన్మార్గాంపై నడవకుండ నాశనం చేయుచున్నాడు". పైన తెల్పిన దానికి ఇచట వివరణ వచ్చినది. "కావున మీకు సామర్ధ్యం ఉన్నంత వరకు దేవునితో ప్రాధేయపడుచు అతని సహాయంను ఆర్జించుము. మరియు శక్తి సామర్థ్యములను వెచ్చించి, ధైర్యంతో తమ బలహీనతను దూరం చేసుకొనుటకు ప్రయత్నించుము. ఎక్కడైతే నిరుత్సాహం కల్గునో అక్కడే స్వచ్ఛతతో, విశ్వాసంతో దేవుని ప్రార్థించుము. ఎందుకనగా స్వచ్ఛత, విశ్వాసం నిండిన భక్తి శ్రద్ధలతో దేవుని ముందు ప్రాధేయ పడినచో ఫలితము పొందకుండ తిరిగి రాలేదు". అందుకే ప్రయత్నించుము. ప్రయత్నించినను ఫలితము లేదని నిరుత్సాము చెందకుము. ఇకపై ఏ ప్రయోజనం చేకూరదని దిగులు చెందకుము. దు:ఆలు చేయుము, దు:ఆలు చేయుము. దు:ఆలు ఎన్ని చేయవలెననగా వాటికి అంతము ఎక్కడా అనేది తెలియకూడదు. కాని సత్యతతో కూడిన హస్తములతో ప్రాధేయపడుము. అల్లాహ్ తాలా సన్నిదిలో దు:ఆ చేయుచున్నప్పుడు స్వచ్ఛతతో కూడిన హృదయంతో దు:ఆలు చేయుము. చూడండి నేను తెల్పునది వాస్తవము. నేను మీ నుండి దీనినే కోరుచున్నాను, దీని కొరకై నేను అల్లాహ్ తాలాతో వేడుకొనుచున్నాను. ఎందుకనగా ఒకవేళ ఈ విధముగానే నడుచుకొన్నచో, హృదయములో స్వచ్ఛత కూడుకున్నచో, దాని ఫలితముగా దేవుని సన్నిదిలో దు:ఆ కల్గినచో, దాని ఫలితముగానే మానవుడు అతని సన్నిధిలో మోకరిల్లినచో, అట్టి చేతులు ఖాళిగా తిరిగి రావు. అల్లాహ్ తాలా తప్పకుండా వారికి అనుగ్రహించుతాడు. "మేము అనుభవంతో తెలుపుచున్నాము. మా వేల దు:ఆలు స్వీకరించబడినాయి, ప్రస్థుతం కూడ స్వీకరించబడుచున్నాయి".

మరల వారు ఇలా తెల్పిరి: "ఒకవేళ ఏ వ్యక్తి అయిన తనలోని సమానత్వం గల అణువుల కొరకు అనగా మరో వ్యక్తి కొరకు మానవత దృక్పథంను ప్రధర్శించడో అతడు లోభితనంను ప్రదర్శించిన వాడగును, ఒకవేళ నేను ప్రయోజనంను, లాభమును చేకూర్చు ఒక మార్గమును చూసినచో వెంటనే ఇతరులను కూడ పిలిచి వారికి ఆ మార్గమును గూర్చి తెలియ జేయుట నా కర్తవ్యం". ప్రయోజన కరమైన, ఉత్తమమైన మార్గమును మనము చూసినాము, అందుకే మనము అహ్మదీయ్యత్‌ను స్వీకరించినాము. కావున ఇప్పుడు మన భాధ్యత ఏమనగా మనము ప్రజలను పదే పదే పిలుచుతు రండి! రండి! ఇచటనే ఇరు లోకములను తీర్చిదిద్దుకునే అవకాశం గలదని ఈ మార్గమువైపునకు ఆహ్వానించవలెను. ఇది కూడ మన భాధ్యతయే, "ఇతరులు ఎంత వరకు మనము చెప్పినదానిపై ఆచరించుచున్నారు అని మనము ఆవేధన చెందకూడదు". మన భాధ్యత కేవలం వారిని ఆహ్వానించడం, వారిని సంస్కరించడం. అందుకే ఇతరులు దానిపై ఆచరించుచున్నార లేదా అని ఆలోచించకుము, ఎందరు మన ఆహ్వానంను స్వీకరించుచున్నారు, ఎందరు తిరస్కరించుచున్నారు అని అలోచించకుము. ఒక ఫారసి పద్యంను వారు తెల్పిరి;

అనగా ఎవరైన ఆలకించినా, ఆలకించకపోయినా నేను సందేశమును చేరవేస్తూనే ఉంటాను, లేదా హితోపదేశము చేస్తూనే ఉంటాను!.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 146,147, ఎడిషన్ 1985, లండన్)

కావున మనము మన ఉన్నతమైన గుణమును ప్రదర్శించుచు , ప్రచార హక్కును కూడ నెరవేర్చవలెను. ఇది ప్రతి అహ్మదీయుని భాధ్యత, ఇటువైపు మనము శ్రద్ధ చూపవలెను. చివరికి ఒక సమయం వచ్చును, ప్రజలు తప్పకుండా ఆలకించెదరు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు ఒకవేళ ఏవరైన వినకున్నను మనము మన సందేశమును అందించవలెయును. కాని దానితో పాటు మనము వారి(అ) జమాఅత్ వైపునకు సూచించు కొనుచున్నప్పుడు మనము శ్రేష్ఠమైన లక్షణాలను కూడ ప్రదర్శించవలెయును. అప్పుడే ప్రజలు మనవైపు దృష్టిని సారించెదరు.

మరల మన స్థితిగతులను మెరుగుపర్చుకొనుటకై ఉపదేశించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: దైవవాణిలో తెల్పబడినట్లు "ఇల్లల్లజీన అలూ బిఇస్తఖ్‌బారి" ఇది గత్తరను గూర్చి అరబ్బి భాషలో అవతరించిన దైవవాణి. దీని అర్థం ఏమనగా, నీ గృహములోకి వచ్చిన వారందరిని నేను రక్షించెదను, కాని ఎవరైతే తమకు తాము ఉన్నతమైన వారిగా భావించుకొందురో, దీని అనువాదం హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పూర్తిగా వినయ విధేయతలను ప్రధర్శించని వారుగా చేసిరి, కేవలం వారిని విశ్వసించిన వారే ఇప్పుడు విధేయతను చూపుదురు, ఏవరైతే పూర్తిగా విదేయతను ప్రదర్శించరో వారు కూడ తమకు తాము ఉన్నతమైన వారిగా భావించుకొను పరిదిలోకే వచ్చెదరు. "ఇది చాల భ్రయ భ్రాంతులకు గురిచేయు దైవవాణి". నేను నీ గృహములో ప్రవేశించు వారిని రక్షించెదనని ఎక్కడైతే అల్లాహ్‌తాలా పూచికత్తును ఇచ్చినాడో అక్కడే నీపట్ల అవిధేయతను ప్రధర్శించు వారిపై ఈ వాగ్దానం నెరవేరదు. తప్పకుండా వారిని కాపాడవలసిన అవసరం అల్లాహ్ తాలాకు లేదని తేల్చి చెప్పడం జరిగినది. మరల వారు (అ) ఇలా తెల్పిరి: "అందుకే కిస్తియే నూహ్‌ను, పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించమని,

వాటికి అనుకూలంగా ఆచరించమని పదే పదే ఆదేశించడమైనది. ఏమి జరుగుతుందో ఎవరికి తెలుసు! మీరు మీ జాతి నుండి ఎన్ని శాపనార్థములు, చివాట్లు పొందవలసి యుండెనో పొందినారు. కాని ఆ శాపనార్థములను, చివాట్లను తీసుకొని దేవుని సన్నిధిలో నీ వ్యవహారంను చక్కదిద్దుకొననిచో మరియు అతని అనుగ్రహంను, కరుణను పొందనిచో ఎన్ని కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చునో తెలియదు". మరల ఇలా తెల్పిరి: "పత్రికల వారు మన వ్యతిరేకతలో ఎంతగా అల్లరులు చేయుచున్నారో చూడుము. అన్ని కోణాల నుండి ప్రయత్నాలను కొనసాగించుచున్నారు". నేడు ఈ వ్యతిరేకత ఇంకా హెచ్చుతూనే యున్నది. ఈ వ్యతిరేకత వలనే యూరప్ నుండి, పాకిస్తాన్ నుండి అనేకులు అహ్మదీయులు వచ్చుచున్నారు. " కాని వారు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా దేవుని ప్రతి పని శుభములతో కూడి యుండును. కాని ఆ శుభముల నుండి మనము భాగం పొందుటకు మనలను మనము మార్చుకొనుచు, సంస్కరించుకోవలసి యుండును. అందువలనే మీరు మీ విశ్వాసాన్ని, ఆచరణను పరిశీలించుకొనుము. మీరు మీ హృదయాన్ని దేవుని సింహాసనమునకు అనుగుణముగా ఉండునంత పరిశుద్ధముగా చేసున్నారా?, నీవు అతని రక్షణలో చేరుకొనునంతగా మార్పును సాధించుకొన్నావా?".

(మల్ఫూజాత్ సంపుట 4, పుట 69,70. అనుబంధము 2, ఎడిషన్ 1985)

కావున ఈ అంశంపై మరోసారి పరీక్షించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. నూతన అహ్మదీయులైన, లేకా పురాతన అహ్మదీయులైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించిన తరువాత ఏనాటి వరకు మనము మన ఆచరణాత్మక జీవితంలో మార్పును సాధించలేమో అనాటి వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరినవారికి లభించే శుభములను, అనుగ్రహములను మనము పొందలేము. మరియు మనము దేవుని రక్షణ పరిధిలోకి కూడ చేరుకోలేము.

మరల ఇలా తెలుపెను: "విశ్వాసం కొరకు నమ్రత భీజం వంటిది. దుష్ట పద జాలమును మనము వీడినచో విశ్వాసం లేలేత ఆకులు చిగురించును. ధనమును జకాఅత్ రూపంలో చెల్లించినచో విశ్వాసపు వృక్షమునకు ఆకులు వచ్చును". ఏవరైతే ఆర్థిక త్యాగాలను చేయుదురో, అల్లాహ్ తాలా మార్గంలో వెచ్చించెదరో వారి విశ్వాసపు వృక్షమునకు అధికంగా కొమ్మలు వచ్చును. "అవి ఆ వృక్షమును మిక్కిలి పటిష్ఠము చేయుటకు దోహద పడును. కామ కోరికలను అణ చివేసుకున్నచో విశ్వాసము వృక్షముపు కొమ్మలు మిక్కిలి పటిష్ఠమగును. పైగా కొమ్మలు గట్టిగా ఉండును". ఎప్పుడైతే మానవుని హృదయంలో కామవాంచలు ఉద్భవించుతాయో, తుచ్ఛకోరికలు జనించుతాయో, మానవ కోరికలు తలెత్తుతాయో అప్పుడు చెడువైపు మన దృష్టి వెళ్ళును. వాటితో మానవుడి పోటి పడి వాటిని ఆచరించకుండా ఉంటూ ఆ కోరికలను అధిగమంచినచో విశ్వాసపు కొమ్మలు మొలకెత్తును, వాటలో గట్టిదనము, పటిష్ఠత మొ॥నవి వచ్చును. మరల ఇలా తెల్పిరి:" తాము చేసిన వాగ్దానములను తూచ తప్పకుండా నెరవేర్చినచో విశ్వాసపు కొమ్మలన్నియు పటిష్టము చెంది వేర్లపై చెట్టు బలంగా నిలబడుతుంది". ప్రతి ఒక్కరు నేను ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత నిచ్చెదను అని వాగ్దానం చేసినారు. ఖుద్దాముల్ అహ్మదియ్యలో కూడ, అన్సారుల్లాహ్‌లో కూడ, లజ్నా ఇమాఉల్లాహ్‌లో కూడ ఈ వాగ్దానంను చేయించెదరు. జమాఅత్‌లో కూడ బైఅత్ సందర్భమున ఈ వాగ్దానంను చేయించబడుతుంది. కావున మనపై గల భాధ్యతలను, అధికారులపై గల భాధ్యతలను, సాధరణ అహ్మదీయులపై గల భాధ్యతలను నెరవేర్చుకొనుచు, చేసిన వాగ్దానాలను కాపాడుకొనుటకు మరియు కర్తవ్యనిర్వాహణను నెర వేర్చుటకు ప్రయత్నిస్తు అహ్మదియ్యత్ యొక్క వాస్తవ రూపంను ఆదర్శప్రాయంగా చూపినచో మరియు మన ప్రవర్తనలు ఇతరులకు భంగం కల్గించకుండ ఉన్నచో మన విశ్వాసపు వృక్షం పటిష్ఠమైన వేర్లు, కొమ్మలపై నిలబడినదని అర్థం. ఇవన్నియు కలసినప్పుడే బలమైన వృక్షం వలే మన విశ్వాసం కూడ బలమైనదిగా మారుతుంది. "ఒక వృక్షము ఎదిగినప్పుడే ఫలములను ఇచ్చును. శక్తివంతముగా నుండును. ఎందుకనగా ఆ శక్తి లేకుండా వృక్షము పూలు పూయదు, కాయలు కాయదు".

(బరాహీనే అహ్మదియ్య, భాగం 5, రుహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 209, అనుబంధము)

ఎప్పుడైతే శక్తివంతముగా ఎదుగునో అప్పుడే అల్లాహ్ తాలా అనుగ్రహము దానికి లభించును. అల్లాహ్ తాలా అనుగ్రహం లభించినప్పుడే ఆ వృక్షము పూలు పూయును. కాయలు కాయును. అందుకే మనము ఎల్లప్పుడు వినయ విధేయతలను పాటించవలెను. దీని ద్వారనే మనము మన మనోవాంచలను త్యాగము చేయు హక్కును నెరవేర్చగలము. మన విశ్వాసంలో వృద్ధి చెందగలము. నేటి కాలంలో మనలను చెడులన్నియు చుట్టు ముట్టనవి. ప్రతి గృహములో టి.వి మరియు ఇంటర్‌నెట్‌లు గలవు. మన విశ్వాస పటిష్ఠత కొరకు వాటి నుండి మనలను మనము కాపాడు కోవడం తప్పనిసరి. అప్పుడే మనము పూలు, పండ్లు నిచ్చు కొమ్మలము అగుదుము. అల్లాహ్ తాలా దయ వలన మన యొక్క మరియు మన పిల్లల ఇరు లోకముల భవిష్యత్తును కాపాడువారమగుదుము.

ఒక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ జమాఅత్ యొక్క భవిశ్యత్తును గూర్చి తెలుపుచు ఇట్లనిరి: "ఈ కాలంలో కూడ ఆధ్యాత్మిక యుద్ధాలే కొనసాగును. షైతాన్‌తో యుద్ధము ప్రారంభమైనది. షైతాన్ తన ఆయుధాలను, సామాగ్రిని తీసుకోని ఇస్లాం కోటపైకి ధాడి చేయుటకు సంసిద్ధమైనది. ఇస్లాంను ఓడించాలని అది ప్రయత్నించుచున్నది. కాని షైతాన్‌తో జరుగే ఈ చివరి యుద్ధములో షైతాన్‌ను ఎల్లప్పటికి ఓడించుటకు అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను స్థాపించెను".

కావున మనము షైతాన్‌తో ఎల్లప్పుడు యుద్ధం చేయుటకు సిద్ధముగా ఉన్నామా? లేదా? అని మన స్థితిగతులను ఎల్లప్పుడు పరీక్షించుకోవలసి యుండును. "దీనిని గ్రహించినవారు అదృష్ట వంతులు". నేటికి కొద్ది సమయం గలదు, ప్రతిఫలమును పొందవచ్చును. " కాని అతి త్వరలో ఒక సమయం వచ్చును. అప్పుడు అల్లాహ్ తాలా ఈ జమాఅత్ యొక్క సత్యతతను సూర్యుని కాంతికన్న అధికంగా ప్రకాశింపజేయును. కాన ఆ సమయంలో ఈ జమాఅత్‌ను స్వీకరించన వారికి ఎలాంటి ప్రతిఫలం లభించదు. పైగా ప్రాయశ్చిత్తపు ద్వారము కూడ మూసివేసినట్లు గానే యుండును". మొత్తానికి స్వీకరించబడుతారు, "కాని నేడు గల ఈ సామర్థ్యము వారికి లభించదు. అప్పుడు ప్రపంచము మనలను లెక్కచేయదు. కానీ నేడు నన్ను స్వీకరించన వారికి వారి మనస్తత్వంతో చాల వరకు పోరడావలసి యుంటుంది. అతనికి బందువుమత్రులందరి నుండి దూరం ఉండవలసి వచ్చును, ప్రపంచ వ్యాపారములలో ఆటంకములు తలెత్తును, దూషణలను భరించవలసి యుండును". నేడు ప్రపంచ దేశాలలో ప్రత్యేకించి ముస్లిం దేశాలలో ఇలాంటి చర్యలనే మనము చూడవచ్చును. " శాపనార్థములు వినవలసి యుండును. వీటన్నింటికి ప్రతి ఫలము అతని అల్లాహ్ తాలా ఆస్థానంలో లభించును. కాని రెండవ కాలం వచ్చినచో ప్రపంచము అంతయు ఈ జమాఅత్ వైపునకు ఒక పర్వతము నుండి నీటి ప్రవాహం క్రిందికి ప్రవహించునట్లు చాలా అధిక సంఖ్యలో శ్రద్ధ చూపెదరు. తిరస్కరించు వారెవ్వరు మనకు కనిపించరు. అలాంటి సమయంలో స్వీకరించనచో వారికి ప్రతిఫలం ఏ విధముగా లభించును. ఆ సమయంలో స్వీకరించుట దైర్యవంతుల లక్షణం కాదు. దు:ఖ కాలంలోనే ప్రతిఫలం లభించును". మరల వారు (అ) ఇలా తెల్పిరి: "మక్కాకు నాయకుడు కాగల శక్తి సామర్థ్యము గల హజ్రత్ అబూబకర్ (ర) ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించి మక్కా పట్టణంలో వారి కి గల గౌరవమును వీడుకొనినందున అల్లాహ్ తాలా వారిని ఒక ప్రపంచానికే నాయకుడిని చేసెను. మరల హజ్రత్ ఉమర్ (ర) ఒక దుప్పటిని కప్పుకొనెను", అనగా వినయ విధేయతలతో ఇస్లాంను స్వీకరించెను. "తద్వారా వారికి ప్రారంభములో ఉన్నంత ధనము లేకుండ పోయెను. ఒక పేదవానిగా జీవితంను గడిపెను. ఇప్పుడు ఏమి జరుగునో జరగనివ్వుము, మేము నావను సముద్రములో వేసినాము నకు అనుగుణముగా జీవితమును కొనసాగించిరి. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించినందున వారికి అల్లాహ్ తాలా అందంచు ప్రతి ఫలంలో ఏమైన తగ్గించి ఇచ్చినాడా. లేదు, ఏవరైన దేవుని మార్గములో ఏ కొదిగ్గా చెలించినచో అందుకు తగిన ప్రతిఫలం పొందకుండా వారు మరణించలేరు, చలించడం నిబంధన". స్వయంగా ముందుకు అడుగులు వేయాలి, స్వయంగా ఆచరించి చూపాలి, అప్పుడే అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించుతాడు. హదీసులో ఒక ఉల్లేఖనం గలదు. ఏవరైన అల్లాహ్ వైపునకు సాధారణంగా నడుచుకుంటు వచ్చినను అల్లాహ్ తాలా అతని వైపు పరుగెత్తుకుంటు వచ్చును." విశ్వాసం ఏమిటనగా కొంచం గోప్యంగా ఉన్నప్పుడే నమ్మవలెయును. ఏవరైతే నెల వంకను చూసెదరో వారిని దూర దృష్టి గలవారని అందురు. కాని పౌర్ణమి నాటి చంద్రుడిని తిలకించి నేను చంద్రుడిని చూసినాను అని ప్రకటించుకునే వాడిని పిచ్చివాడిగానే భావించెదరు". (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 25,26, ఎడిషన్ 1985, లండన్)

అల్లాహ్ తాలా మనకు మన విశ్వాసాన్ని పటిష్ఠం చేసుకొను శక్తినిచ్చునుగాకా! అతని ఆజ్ఞానుసారం నడుచుకొంటు అతని ప్రీతిని పొందు వారమగుదుము గాకా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన బైఅత్ హక్కును కూడ నెరవేర్చుకునే భాగ్యమును ప్రసాధించునుగాకా! మన ఆచరణల ద్వారా ప్రపంచానికి సన్మార్గామును చూపువారిగా చేయునుగాకా! అల్లాహ్ తాలా మనకు చేసిన ఉపకారములకు వాస్తవంగా కృతజ్ఞతలు తెలుపువారలము అగుదుము గాకా! అల్లాహ్ తాలా మనకు ఈ భాగ్యమును నొసంగును గాకా! (ఆమీన్) ☼☼☼

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387 9949146660
Love for All Hatred for None
మస్తూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జులు చేయబడును.

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 09 June 2016 Issue No.14

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

*(2 వ పేజి తరువాత భాగం)* ఇతర వస్తువులను అతనికి ఎదురుగా శూన్యముగా భావించుటయే విశ్వాసము.

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 331, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

విద్యా, విశ్వాసపరమైన ఆలోచనలు వచ్చినచో మనలను పుట్టించినవాడే అల్లాహ్ అని మనకు తెలుసు. అల్లాహ్‌యే సదా యుండువాడు, జీవించు దేవుడు. దుఆలను వినును, అందుకే అతనినే ప్రేమించవలెను.అయినను అల్లాహ్ తాలాతో ఏర్పరచుకోవలసినంత అనుబంధమును మనలోని అధికులు ఏర్పరచుకోరు. ఇతర ప్రతి సంబంధమును ఆ సంబంధము శూన్యముగా చేయవలెను. రమజాన్‌లో ఒక వాతావరణ ప్రభావములో ఇటువైపు అడుగులు పడడం మొదలగును. కాని రమజాన్ తర్వాత అధికులతో జరుగునదేమనగా ఈ అడుగులు క్రమేణ పూర్తిగా నిలిచిపోవును. కావున అల్లాహ్ తాలా తప్ప ప్రతి ఒక్కటి శూన్యమని ఆచరణాత్మకంగా నిరూపించుటకు మనమందరం ప్రయత్నించవలెను, ఈ విషయం అర్థం చేసుకొనుటకు మన హృదయాలలో దైవభీతి తప్పక కల్పించుకొనవలెయును. మీ హృదయాలలో దైవభీతి కల్గుటకు అల్లాహ్‌నే ఆరాధించుము అని అల్లాహ్ తాలా పై సూక్తిలో తెల్పడం జరిగినది. ఆరాధనల ముఖ్యోద్దేశము కేవలం అల్లాహ్‌ను గుర్తించడమే కాదు, తద్వారా దైవభీతిని కల్పించుకొని తమ ఆధ్యాత్మిక ఉన్నతస్థాయిలను కూడ పొందవలెయును. అల్లాహ్ తాలా గుణాల ఆవశ్యకతను కూడ పొందవలెయును. గుణాల ఆవశ్యకతను తెలసుకొన్నప్పుడే అల్లాహ్ ముందు అన్ని వస్తువులు శూన్యమవుతాయి లేదా శూన్యమవగలవు. ఉదా॥ అల్లాహ్ తాలా ఇచట మీ పోషకున్ని ఆరాధించుము అని ఆదేశించినాడు. పోషకుడు అనేది అల్లాహ్ యొక్క సంరక్షించు, జనింపజేయు లక్షణము. మరల నెమ్మది నెమ్మదిగా పెరుగుదలను ఇస్తుంది, దానిని వృద్ధి చేస్తుంది. కావున ఇచట అల్లాహ్ తాలా మీ పోషకున్ని ఆరాధించుము అని ఆదేశించుటలో మీ భవిష్యపు వృద్ధులన్ని మీ పోషకునితోనే అనుసంధానం చేయబడినవని, అతనితోనే ముడిబడి యున్నవని తెల్పడమైనది. కావున ఎప్పుడైతే నీవు ప్రత్యేకమైన శ్రద్ధతో అతనిని ఆరాధించెదవో అప్పుడు పోషక లక్షణాల సాధారణ అనుగ్రహం వలన ప్రాపంచిక, ప్రకృతి సిద్ధమైన లాభాలతో పాటు మీ ఆధ్యాత్మిక శక్తులలో కూడ వృద్ధి మరియు పోషణ కూడ జరుగును. కావున ఎప్పటి వరకైతే మన ఆధ్యాత్మిక స్థితులు అభివృద్ధి చెందవో, లేదా చెందకుండ ఉండునో అప్పటి వరకు మన ఆరాధనల హక్కులను నెరవేర్చడం లేదనే సందేశము మనకు ఇందులో గలదు. ఫలితముగా మనము మన పోషకుని ఆధ్యాత్మిక పోషణనల ప్రయోజనంల నుండి ప్రయోజనం పొందజాలము. మనము మన పోషకుని భావము తెలుసుకొని అతని లక్షణముతో ఆధ్యాత్మికముగా ప్రయోజనము పొందినప్పుడే దైవభీతిలో వృద్ధి చెందగలము. దైవభీతిలో వృద్ధి చెందినప్పుడే మన ఆరాధనలు రమజాన్ వరకు మాత్రమే పరిమితమై యుండక సంవత్సరం పొడుగునా, జీవితాంతం కొనసాగును. ఈ ఆలోచనతో మనము మన ఆరాధనల వైపు దృష్టి సారించవలసిన అవసరమున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. అసలు విషయమేమనగా మానవున్ని పుట్టించు ముఖ్య ఉద్దేశము, కారణము ఇదే. మరో చోట **వమా ఖలక్తుల్ జిన్న వల్ ఇన్స ఇల్లా లియాబుదూన్** అనెను. (అజ్జారియాత్:57) అనగా ఒక వ్యవసాయదారుడు భూమిని శుభ్రముగా చేసినట్లు మానవుడు అలసత్వము, తొంటరితనమును దూరము చేసినప్పుడు దానిని ఆరాధన అని అనవచ్చును.

(మల్ఫూజాత్ సంపుటి2, పుట 64-65, ఎడిషన్ 1985, లండన్)

మరల ఇలా తెల్పిరి: మిమ్ము పుట్టించుటలో అల్లాహ్ తాలా యొక్క ఉద్దేశమేమనగా మీరు కేవలం అతనినే ఆరాధించండి, మరియు అతని వారులు గమ్ము. ప్రపంచము మీ లక్ష్యము కాకూడదను విషయమును అర్థము చేసుకోవలసిన అవసరం మీకు ఎంతైనా గలదు. మరల ఇలా తెల్పిరి: నేను పదే పదే ఈ విషయమును ఎందుకు తెల్పుచున్నాను అనగా నాదృష్టిలో ఉన్న విషయం కేవలం ఇదియే, దీని కొరకే మానవుడు పుట్టించబడినాడు, మరియు దీనిని నుండే అతడు దూరంగా ఉన్నాడు. (మల్ఫూజాత్,సంపుటి1,పుట 183-184)

ఇటు వైపు చాలా శ్రద్ధ చూపించవలసి ఉన్నది

నాకు ఎప్పుడైన ఎవరైన పదవిదారులు, కార్యనిర్వహకుల గూర్చి వారు నమాజ్‌లు చదవడం లేదని , మస్జిద్‌కు రావడం లేదని, మరి కొందరు గృహాలలో కూడ నమాజ్‌లు సల్పడం లేదని వారి భార్యలే నాకు సమాచారం అందించినప్పుడు నా మనసుకు చాలా బాధ కల్గుతుంది. కావున మనకు మన ఆరాధానల వైపు శ్రద్ధ చూపించవలసిన అవసరం గలదు. అలా కానిచో మనలో విశ్వాసం జనించదు. విశ్వాసం లేనిచో మనము అల్లాహ్ హక్కులను, అతని జీవరాశుల హక్కులను నెరవేర్చలేము. పైగా మనము జమాఅత్‌కు కూడ ఏవిధముగా ప్రయోజనం చేకూర్చలేము. మన వృత్తిలో కూడ ఎలాంటి శుభములు కల్గవు. కావున అల్లాహ్ తాలా శుభములను పొందుటకు, ఆధ్యాత్మిక ప్రగతిని సాధించుటకు అనుక్షణం జాగరూకులుగా యుండుచు మన ఆరాధనలను పర్యవేక్షించుచు, రక్షించుకోవలసిన అవసరముంది.

అల్లాహ్ తాలా మరో ఆదేశము మన కొరకు ఇట్లు గలదు.

**యా అయ్యుహల్లజీన ఆమనూ లా తఖూనుల్లాహా వర్రసూల వతఖూనూ అమానాతికుమ్ వ అన్‌తుమ్ తాలమూన్** అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్ తాలా, అతని ప్రవక్త పట్ల అన్యాయముగా వ్యవహరించకుము. లేనిచో మీరు మీ పట్ల కూడ అన్యాయముగా వ్యవహరించువారగుదురు.

ఇది అతి శ్రద్ధ వహించదగిన, ముఖ్యమైన ఆదేశము. అన్యాము కేవలము పెద్ద పెద్ద విషయములు లేదా కార్యములలోనే కాదు, చిన్న చిన్న విషయములు, కార్యముల నుండి పెద్ద పెద్ద విషయములు, కార్యముల వరకుండును.

ఒక పవిత్ర జమాఅత్ స్థాపించుటకు వచ్చిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ బైఅత్ నిబంధనలలోని రెండవ నిబంధనలో ప్రత్యేకముగా అన్యాయము చేయకూడదని, దానితో దూరముండవలెనని మనతో ప్రతిజ్ఞ చేయించిరి.

(సేకరణ: ఇజాలె అవ్‌హాం, రుహాని ఖజాయిన్ సంపుటి3, పుట563-564)

ప్రతి దుష్కార్యము, అది చిన్నదైనను లేదా పెద్దదైనను దుష్కార్యమే. కాని కొన్ని దుష్కార్యములు ఎలా నుండుననగా అవి ఇతర దుష్కార్యములను కూడ పుట్టించును. ఇటువంటి దుష్కార్యములలో ఒక దుష్కార్యము అన్యాయము. అన్యాయము చేయు అలవాటు అనంతరం న్యాసములలో, కర్తవ్యములను నిర్వర్తించుటలో కూడ అన్యాయము చేయించును. కనుక అన్యాయము చేయువాడు అల్లాహ్ తాలా హక్కులు చెల్లించలేడు, ప్రజల హక్కులు కూడ చెల్లించలేడని అల్లాహ్ తాలా తెలిపెను. ఒక అన్యాయుడు నేను నమాజ్‌లు సల్పుతున్నాను, ఆరాధనలు చేయుచున్నానని లక్షల సార్లు చెప్పుకుంటు తిరిగినను ఒక వ్యక్తి అన్యాయము చేసుకుంటు విశ్వాసంను కల్గియుండడం మరియు హక్కులను నెరవేర్చడం అనునది ఏమాత్రం సాధ్యం కానిది. ఎందుకనగా నేను పైన పేర్కొనట్లుగా ఆరాధనల లక్ష్యయము విశ్వాసంను పుట్టించుకోవడం, విశ్వాసం యొక్క అర్థం అల్లాహ్ తాలా ప్రేమ, కోపము వలన అల్లాహ్ తాలా మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చడం, హక్కులను నెరవేర్చుటలో అన్యాయము జరిగినచో అది విశ్వాసం నుండి దూరం చేయును. ఫలితముగా ఇటువంటి వ్యక్తి దుఆలను కూడ అల్లాహ్ తాలా ఆమోదించడు. అన్యాయుడు ఒక ఆరాధకుడు అగుటను ఒక వైపుంచితే కనీసం ఒక విశ్వాసి కూడ కాజాలడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇలా తెల్పిరి: ఏ వ్యక్తి హృదయంలో కూడ విశ్వాసం, మార్గభ్రష్టు తనం, నిజాయితి, మోసం కలసి ఉండవు. అదే విధముగా ఒక న్యాయస్థుడు మరియు అన్యాయస్థుడు ఒకే చోట ఉండలేరు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి3, పుట 320, ఉల్లేఖులు హాభీహురైరత హదీస్ నం8577, ప్రచురణ బేయిరూత్ 1998)

కావున విశ్వాసానికి చిహ్నము నిజాయితి మరియు న్యాయమును చెల్లించుట. అందుకొరకే మరో చోట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి: విశ్వాసిలో అసత్యం,అన్యాయం కాకుండ మరే చెడు అలవాట్లయిన ఉండవచ్చును కాని ఆ విశ్వాసిలో ఈ రెండు చెడులు మాత్రం ఉండవు. అసత్యం పలుకువాడు, అన్యాయము చేయువాడు ఏనాడు విశ్వాసి కాజాలడు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి7, పుట 397, ఉల్లేఖులు అబూ అమామతుల్ బాహలి, హదీస్ నం22523, ప్రచురణ బేయిరూత్ 1998)

*(మిగతా భాగం రాబోవు సంచికలో)*